Reg. No. 1118.

Founder : K. NAGESWARA RAO

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా.

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. * ANDHRA PATRIKA, MADRAS, WEDNESDAY, 27-1-43 * No. 264

ప్రెసిడెంటు రూజువెల్టు ప్రధాని చర్చిల్ సమావేశం

ఫ్రెంచి మొరాకోలో పదిదినముల సమాలోచనలు

భవిష్యతు యుద్ధ కార్యక్రమముగురించి ముఖ్యనిర్ణయాలు

లండన్, జనవరి 26:—

బ్రిటిష్‌ప్రధాని చర్చిలుగారున్నూ, ప్రెసిడెంటు రూజువెల్టున్నూ, ఫ్రెంచి మొరాకోలోని కాసాబ్లాంకావద్ద సమావేశమై 10 దినములు చర్చలు జరిపిరి.

ఈ సభలో రెండు ముఖ్యవిషయములు చర్చింపబడెను.

(1) మిత్రరాజ్యాల అంగబలమును అర్థబలమును సమగ్రముగా సమకూర్చుకొనుటకు సాధనోపాయములు.

(2) ప్రపంచములోని అన్నిప్రాంతాలలోను శత్రువును ఎక్కడెక్కడ ఏవిధంగా ఎదిరించవలసినది అందుకొరకై మిత్రరాజ్యాలు ముక్తుందుగా ఉపక్రమించి ఏవిధంగా ముందంజవేయవలసినది.

ప్రభుత్వప్రకటన

నేడు ఈ విషయమై ప్రకటింపబడిన ప్రభుత్వ ప్రకటనలో ఇట్లు చెప్పబడెను.

1943 సంవత్సరములో జరుగవలసిన మిత్రరాజ్యాలవారి యుద్ధతంత్ర వ్యూహములగూర్చి యీసభలో సమగ్రంగా చర్చింపబడెను.

శత్రువులవల్ల ఒత్తిడిని రష్యాకు తగ్గించుటకొరకై శత్రువును ఇతర రంగములలోకి ఎక్కడెక్కడ ఏవిధంగా ఆకర్షించవలెననే విషయమై చర్చింపబడెను.

చర్చిలుగారి ప్రకటన

ఈ సమావేశ పర్యవసానమును గూర్చి చర్చిలుగారిట్లుపత్రికాప్రతినిధులతో చెప్పిరి.

యుద్ధతంత్ర నిర్ణయ సంప్రతింపు సమావేశములోకెల్ల ఇది చాలా ముఖ్యమైనది. ఈ సభలో చర్చించవలసిన వ్యవహారవిషయముల గూర్చి ఆయా శాఖాధికారులు అహోరాత్రులు లెక్కలు కాగితాలు తయారుచేయుటకై కృషిచేసిరి. చాలా సమగ్రమైన రికార్డులను తయారుచేసి చర్చించిరి. మిత్రమండలి యుద్ధతంత్రము ఇప్పుడు ఏ రంగములో సమర్థముగా సాగింపబడుచున్నదో ఆ యుద్ధరంగ ప్రాంతములోనే యీ సమావేశం జరిగెను.

చైనా - రష్యా నాయకులు రాజాలనందుకు విచారము

ఈ సభకు చియాంగుకైషేకున్నూ స్టాలిను న్నూ హాజరుకాన దున విచారంగా ఉంది కాని యుద్ధసంక్షోభం వల్ల వారు తమ దేశాలనుండి కదలిరాలేకపోయిరి.

ఈసభకు వచ్చిన అమెరికను సైనికశాఖాధికారులును, బ్రిటిషుసైనికశాఖాధికారులును ఒక్క టేహోటలులో మకాముచేసిరి. అందువల్ల ఎక్కువ పరస్పరముగా సంప్రతించుకొనగల్గిరి.

రష్యనులుచేయుచున్న యుద్ధయ వారి ధైర్యసాహసములు ఎక్కువగా కొనియాడబడెను.

వివాదములు లేవు

చర్చిలుప్రధాని ఇంకను యిట్లుచెప్పెను:- ఈ మహాసంగ్రామ సందర్భములో ఏవిషయములోనైనను నాకు రూజువెల్టుగారికి ఏవిధమైన భిన్నాభిప్రాయములును కలుగజాలవు. అటువంటి వ్యవహారాటంకములు కలుగజాలవు. మే మిద్దరమున్నూ కలిసి ఒక్కటిగా వ్యవహరిస్తున్నాము. ఈస్నేహబాంధవ్యమే. యుద్ధతంత్రమునకు బలమునిచ్చుచున్నది. ఉత్తరాఫ్రికాలో జరుగుచున్న యుద్ధములో రూజువెల్టుగారిఆజ్ఞానుసారమే వ్యవహరిస్తున్నాను. ఈ ఆఫ్రికా విజయములవల్ల భవిష్యద్యుద్ధతంత్రస్వరూపమంతయు మారిపోవుచున్నది. ఈ ఆఫ్రికా యుద్ధతంత్రంవల్ల హిట్లరు తంత్రాలకు మించిన యుద్ధతంత్రసామర్థ్యమును మనము చూపించినాము. హిట్లరును మోసగించినాము. రామెలుసేనాని 1500 మయిళ్లు వెనుకకు పారిపోయినాడు. బహుశః ట్యునీసియాను రక్షించడంకోసం ట్యునీసియాకు పారిపోయి యుండవచ్చును. ఈసభలో జరిగిన చర్చలు చాలాసమగ్రంగా జరుపబడినవి. శత్రువులు సంపూర్ణశరణాగతికి వచ్చేవరకు యుద్ధం సాగింపబడును. అది నిశ్చయం.

రూజువెల్టు ప్రకటన

పత్రికా ప్రతినిధులతో రూజువెల్టు ఈ క్రింది రీతిగా చెప్పెను:—

మూర్షలు చియాంగుకైషేకు గారున్నూ స్టాలినుగారున్నూ ఈ సభకు రాజాలనందుకు చింతించుచున్నాను. జర్మనీ, జపాను, ఇటలీ అనే మూడు రాజ్యాలున్నూ ఏ షరతు నియమాలు లేకుండా పూర్తిగా మనకు లొంగి లోబడినదే తప్ప ఆ మూడు రాజ్యాల అధికారం పూర్తిగా అంతరించిననే తప్ప ప్రపంచానికి శాంతిలేదు. ఈ సభను "సంపూర్ణ శత్రు శరణాగతి నిగ్గయ" మహాసభయని పిలువవచ్చును. కాని, ఆమూడు రాజ్యాలనున్నూ, ఆ మూడు రాజ్యాలలోని ప్రజలనున్నూ నాశనము చేస్తామని అన్నయించరాదు. కాని ఆ రాజ్యాల ప్రభుత్వ సిద్ధాంతములు రూపుమాపబడును. ఇతర రాజ్యాలకు ఆ రాజ్యాలవల్ల భయములేకుండా చేయవలెను.

ప్రెసిడెంటు రూజువెల్టుగారు అమెరికా నుంచి కాసబ్లాంకాకు విమానంమీద వచ్చియుండిరి.

సభలో పాల్గొనినవారు

రూజువెల్టుగారి వెంట ఆయన కార్యదర్శులను సోరీ హాప్కిన్సుగారును, అరువుకవులు వ్యవహారశాఖలో రూజువెల్టుగారి వద్ద వుండే ప్రత్యేక ప్రతినిధియగు ఆవెరిలుహారిమనుగారును ఆసమావేశానికి హాజరైరి. చర్చిలుగారి వెంట యుద్ధరవాణా శాఖామంత్రి యగు లెథర్స్ ప్రభువున్ను సభకు హాజరైరి. జనవరి 14 తేదీనుండి 10 దినములు ఈసభ సమావేశము జరిగెను.

బ్రిటిషు సైనికశాఖాధిపతులున్నూ నౌకాశాఖాధిపతులున్నూ విమానదళశాఖాధిపతులున్నూ హాజరైరి. మధ్య ప్రాచ్యములోని బ్రిటిషు సర్వసేనానియగు హెరాల్డు అలెగ్జాండరుగారును మధ్యప్రాచ్యములోని అమెరికను సర్వసేనానియగు అడ్రూసుగారును, యీ సెస్టవరుగారును ప్రేక్షకులుగా హాజరైరి.

మొరాకో సుల్తానుకు విందు

రూజువెల్టుగారు యీ సభలో చర్చలు సాగించుచుండుటయే గాక ఒకనాడు మొరాకో సుల్తానుకున్నూ ఆయన కుమారునకున్నూ విందొసంగిరి.

సమావేశ వివరములు

రోజుకు రెండు మూడు సార్లుకూడా సభ సమావేశమయ్యెను. సంగ్రామరంగమునకు సంబంధించిన అన్నివిషయాలు చర్చింపబడెను. ఇంత దీర్ఘంగా అమెరికా ఇంగ్లాండులకు సంప్రతింపు జరిగియుండలేదు. రెండు రాజ్యాలకు అభిప్రాయాలు పూర్తిగా ఏకీభవించెను.

స్టాలినుకు ఆహ్వానం

ఈసభకు స్టాలిను ఆహ్వానింపబడెను. కాని రష్యాలో యుద్ధం తీవ్రంగా జరుగుచున్నసమయంలో రష్యావిడిచి రాజాల నని జవాబిచ్చెను. స్టాలిను కూడా వచ్చెదనని చెప్పియుండినయెడల, స్టాలిను హాజరగుటకు వీలుగా ఇంకను మరింత తూర్పుగానున్న మరొకపట్టణంలో యీ సమావేశం జరుపబడేది. అమెరికా యింగ్లాండుల యుద్ధతంత్రసంకల్పములు స్టాలినుకు తెలియజేయబడెను.

చియాంకుకైషేకునకుకూడా సహాయం చేయుటకై అమెరికా ఇంగ్లాండులు చేయు

(2 వ పేజి చూడుడు)

మంత్రి కాసీ ప్రణాళిక

ట్రిపోలిటానియా పరిపాలన

ఫాసిస్టు సిద్ధాంతాల అణచివేయ కట్టుదిట్టములు

కైరో, జనవరి 26:—

లిబియాలో మకాముగానున్న బ్రిటిషు మంత్రియగు కాసీగారు యీ క్రింది రీతిగా కొన్ని బందోబస్తులను చేయుచు బ్రిటిషు అష్టమసైన్యముచే ఆక్రమింపబడిన ట్రిపోలిటానియాలో బ్రిటిషు మిలిటరీ ప్రభుత్వమును స్థాపించిరి. ఇందుకొరకై 7 కట్టుదిట్టములను నిబంధించుచు ఒకప్రణాళికను తయారుచేసి ట్రిపోలీనగరమునందు ఆ ప్రకటనపత్రములను ప్రజలందరు తెలిసికొనుటకై అంటించిరి. ట్రిపోలిటానియాలోని ఇటలీ ప్రభుత్వము అంతరించుటతోడనే అనటి ఫాసిస్టుఉద్యమ ప్రచార సంఘములు కూటములు కూడా అంతరింపజేయబడుచున్నవి.

ఏడు కట్టుదిట్టాలు

7 కట్టుదిట్టములు ఏవి యనగా:—

(1) తంతి తపాలా ఆఫీసులవద్దను టెలిఫోను ఆఫీసులవద్దను బ్యాంకులవద్దను ఇతర పబ్లికు భవనముల వద్దను బ్రిటిషు సైనికుల పహారా ఉండును.

(2) ఫాసిస్టునాయకులు, ఫాసిస్టుపక్షాభిమానులు, అధికారులు గాని అనధికారులు గాని నిర్బంధితులుగా నుంచబడెదరు. ఫాసిస్టు సమాజములు మూసివేయబడును. పాఠశాలలందు ఫాసిస్టుసిద్ధాంతములను బోధించరాదు. ఫాసిస్టుభావము ప్రచారమే నిషేధింపబడును.

(3) ఫాసిస్టు జెండాలను తీసివేయవలెను ఫాసిస్టు పతక చిహ్నములను ధరించరాదు. ఫాసిస్టు దుస్తులనుకూడా ధరింపరాదు.

(4) బ్యాంకులలో ఫాసిస్టు పార్టీల తాలూకు ఉన్నట్టి ద్రవ్యనిధులు వారికి యివ్వబడక స్తంభింప చేయబడును.

(5) ఫాసిస్టు ద్రవ్యము ప్రయివేటుఆసాములచేతులలో ఉన్నయెడల అట్టి సొత్తును మిలిటరీ గవర్నమెంటు వశపరచుకొనును.

(6) ధర్మాదాయ నిధులు కూడా మిలిటరీ గవర్నమెంటువారి కంట్రోలులోనే ఉంచబడి సక్రమంగా వినియోగింపబడుచుండును. అట్టి ద్రవ్యము కుట్రలకు తిరుగుబాటులకు వినియోగింపబడకుండా చూడబడును.

(7) ఇప్పుడు ట్రిపోలిటానియాలో నున్న ఇటాలియను కోర్టులు న్యాయసభలు యథావిధిగానే వ్యవహరించుచుండగలవు. కాని అవి కొత్త మిలిటరీ ప్రభుత్వానికి లోబడే వ్యవహరించును.

(8) ప్రజలందరికి సమృద్ధిగా తగినంతఆహారపదార్థసామగ్రి సప్లయి చేయబడును. దేశములో సంక్షోభములున్నూ కల్లోలములున్నూ కలుగజేసేవారే అరెస్టుచేయబడుదురు. దేశములోనున్న పరిశ్రమల కర్మాగారములు ఫ్యాక్టరీలువృద్ధిచేయబడును. వీనిలోనిఫాసిస్టు తత్వముమాత్రము రూపుమాపబడును.

అహమదాబాదులో పోలీసు కాల్పులు

వెక్కునగరాలలో అరెస్టులు

స్వాతంత్ర్యదినోత్సవం ఊరేగింపులు

(అసోసియేటెడ్ ప్రెస్)

అహమదాబాదు, జనవరి 26:—

నేడు అహమదాబాదులో స్వాతంత్ర్యదినము నిమిత్తము హరటాలు జరిగినదిగాని ఎల్లిసుబ్రిడ్జి ప్రాంతములో కొందరు తమదుకాణములను మూయలేదు. అక్కడ కొందరు పికెటింగుచేసిరి. వారిలో నలుగురిని పోలీసువారు అరెస్టుచేసిరి.

తుపాకి కాల్పులు

నేడు అహమదాబాదులో ధనసుతారు వీధిలో 200 మంది ప్రజలు చేరిరి. వారు పోలీసువారిమీద రాళ్లను విసరిరి. పోలీసువారు తుపాకులను కాల్చిరి. ప్రజలలో ఒకనికి గాయములు తగిలెను.

మరి 12 వీధులలో కూడా ప్రజలు రాళ్లను విసరిరి. యెవరికిని గాయములు తగులలేదు.

గోమతీపూరులో వకసంఘం చేరినది. వారు పోలీసువారిని కొట్టిరి. వారిలో 8 మందిని పోలీసువారు అరెస్టుచేసిరి.

కరాచిలో అరెస్టులు

కరాచి, జనవరి 26:—

నేడు కరాచిలో స్వాతంత్ర్య దిన సందర్భమున బులిటిన్లను పంచిపెట్టుట మొదలైన పనులను చేసినందుకు 40 మందిని పోలీ

(4-వ పేజి చూడుడు)

తెనాలి రేపల్లె తాలూకాలలో 144 శెక్షన్

బహిరంగసభలు పూరేగింపుల నిషేధం

ఆంధ్రదేశంలో స్వాతంత్ర్యదినోత్సవాలు-అరెస్టులు

(మా విలేకరుల వద్దనుండి)

తెనాలి, జనవరి 26:—

తెనాలి డిప్యూటీకలెక్టరు పి. శివశంకరంపిళ్లెగారు 25-1-43 మొదలు తెనాలి రేపల్లెతాలూకాలలో ఎచ్చటనైనను బహిరంగసభలుగాని పూరేగింపులుగాని వారం రోజులవరకు జరుపరాదని 144 శెక్షన్ ప్రకారం వుత్తరువును టమటమారూపమున తెలియజేసిరి.

ప్రత్యేకవ్యక్తులకు నోటీసులు

పై ప్రకారం బహిరంగసభలలోగాని వుత్సవములలోగాని పాల్గొనరాదని 1. రావి చిన్నమ్మయ్య, 2. తేలప్రోలు సుబ్బారావు, 3. ఆరవేటి రాములు, 4. పోలేపెద్ది కృష్ణమూర్తి, 5. కంచర్ల మంగపతిరావు, 6. చావలి రామకోటేశ్వరరావు, 7. చదలవాడ పిచ్చయ్య, 8. కె. వెంకటస్వామి గార్లకు 144 శెక్షన్ గల ఆర్డరులను తెనాలి పోలీసువారు అందజేసిరి.

(3 పేజి చూడుడు)

బ్రిటను యుద్ధవ్యయం

రోజుకు 140 లక్షల పౌనులు

కామన్సులో ఆర్థికసభ్యుని ప్రకటన

లండను, జనవరి 26:—

ఖజానాశాఖామంత్రి సర్ కింగ్‌స్లీవుడ్ గారు కామన్సుసభలో నేటి క్రిందిప్రకటన గావించిరి:—

యుద్ధమునకుగాను బ్రిటను యిప్పుడు రోజుకు దాదాపు 140 లక్షల పౌండ్లు ఖర్చుచేయుచున్నది. ఇటీవల యుద్ధఖర్చు రోజుకు 12½ లక్షలు పెరిగినది. ఉత్తర ఆఫ్రికా, లిబియా, ఖండాంతరముల యందలి ఇతర ప్రాంతములలో నడుచున్న ఖర్చే యిందుకు కారణము. ఈ సంవత్సరము ఖర్చు 450 కోట్ల పౌనులగునని మొదట ఆదాయవ్యయ పత్రములో అంచనా వేసియుంటిమి. కాని 490 లక్షల పౌనులగును. ఇంత గొప్పమొత్తములను అంచనా వేయునప్పుడు 100 కి 5 వంతులు ఖర్చుపెరుగుట యందెట్టి ఆశ్చర్యము లేదు.

పన్నులపై ఆదాయం హెచ్చును

మద్యములు, పొగాకు విలాసములపై పన్నులు, కొనుగోలు పన్నులపై అనుకొన్న దానికంటె యెక్కువ వేచ్చును.

ధరలకంట్రోలు

కంట్రోలులేని వస్తువులపై ధరలు విశేషముగా పెరిగినవి. ఈ కారణముచేత ధరల కంట్రోలును యింకా కొన్నివస్తువులకు వర్తింపచేయదలచుచున్నాము.

మన ఆర్థికవ్యవస్థ చాల సౌష్టవముగా నుండుటచేత స్వాతంత్ర్యమునకై మనము గావించుచున్న ఈ మహాసంగ్రామములో మన సాధనసంపత్తి, నైతికబలము అభివృద్ధి యగుచున్నవి.

క్రొత్త బంగారములకు పార్లమెంటు సమ్మతి

ప్రస్తుత ఆర్థికసంవత్సరాంతమువరకు కావలసిన అదనపుఖర్చులకు 90 కోట్ల మిలియనుపౌండ్లు, మందు యుద్ధఖర్చుకు 100 కోట్లపౌనులు ఋణముచేయుట కధికారమొసంగవలెనని సర్ కింగ్‌స్లీ వుడ్‌గారు పార్లమెంటువారిని కోరిరి. వోటులేకుండ సభవారిందుకంగీకరించిరి.

లండన్, జనవరి 26 —

నైరృతి పసిఫికు యుద్ధకార్యాలయ ప్రకటన యిట్లు తెలుపుచున్నది.

మన బాంబరు విమానాలు రాబాలు రేవు మీద రెబ్బలీసినపుడు 2000 టన్నుల బహుశా మందుగుండు సామగ్రి నావకు బాంబు తగిలెను. అది వెంటనే ప్రేలెను. గస్మాటా విమానాశ్రయమును కూడా మన విమానాలు బాంబుచేసెను.

జిరో, డిగాల్ సమావేశం

భవిష్యతు కార్యవిధానం గూర్చి ఏకాభిప్రాయం

లండను, జనవరి 26:—

రూజ్‌వెల్టు చర్చిలుగార్లు సమావేశమైన సందర్భంలోనే ఉత్తరాఫ్రికాలోని ఫ్రెంచినేనలకు సర్వసేనానిగా నున్న జనరలు గిరాయున్నూ స్వతంత్రఫ్రెంచిపక్ష నాయకుడగు డిగాలీ సేనానియున్నూ అనేకవిషయాలు కలిసిమెలసికాసబ్లాంకాలో సమావేశమై సంప్రతించిరి. వీరుభయులుకలిసి యీ క్రిందిరీతిగా ఒకప్రకటనచేసిరి.

మే మిద్దరము కలిసి మాట్లాడినాము. సాధించవలసిన యుద్ధలక్ష్యమునగూర్చి ఉభయులము ఏకీభవించితిమి. ఫ్రాన్సును శత్రువుల బారినుండి రక్షించి ఫ్రాన్సును తిరిగి స్వతంత్రరాజ్యముగా చేయుటయే మా లక్ష్యము. ఇందుకొరకై మిత్రమండలితో ఏకీభవించి స్వతంత్ర ఫ్రెంచిపక్షములోని వారందరును పోరాడవలసి యున్నది.

15 పెట్రోలు క్లుప్తతకు సూత్రములు

1 చెడ్డ డ్రైవింగు

పట్టాలమీద రైలును నెనుకమార్గంగా నడిపించడము యెటువంటిదో, ఆక్సిలిరేటర్ని, బ్రేక్ పెడల్ని హటాత్తుగా వాడడంకూడా అటువంటిది. ఎంతో అవసరమైన పరిస్థితులలోతప్పితే—యీ రెంటిలో దేనినీకూడా అంతహటాత్తుగా, అంత మొరటుపడితో ఉపయోగించకూడదు. ఈ కంట్రోల్సును తప్పుపద్ధతిలోవాడడమువల్ల 16 హార్సుపవర్ కారులో గాలనుకు వెళ్లవలసినదానిలో 5 మైళ్లకు వుపయోగపడే పెట్రోలు వృధాఔతున్నది.

ఉచితము "పెట్రోలు క్లుప్తతకు 15 సూత్రములు" అనే కరపత్రపుప్రతులు కోరేవారు హాంకాంగ్ హౌస్ కలకత్తా విలాసానికి వ్రాసిన ఉచితముగా పొందగలరు. కరపత్రములు ఇంగ్లీషు, హిందీ, ఉర్దూ, బెంగాలీ, మరాఠీ, గుజరాతీ, గుర్ముఖి భాషలలో వున్నవి.

బర్మా-షెల్

గాలనుకు ఎక్కువమైళ్లు నడపడం యుద్ధవిజయానికి సహాయపడుతుంది

BSGK-38. Tg.

మేలైన రకపు మెరుగుకాగితములు

లక్షలకొలది రూపాయల విలువగల యంత్రములు అమెరికా నుండి తెప్పించి వాటితో ఈ మెరుగుకాగితములు మదరాసులో తయారుచేయబడినవి.

కొయ్యసామానులు:

బల్లలు, కుర్చీలు, బీరువాలు, మంచములు మొదలగు సామానులను అద్దమువలె తళతళ మెరయునట్లు చేయుటకు అజాక్సు మెరుగు కాగితములే మీకు కావలసినవి.

లోహపు సామానులు:

కంచు, రాగి, ఇనుము మొదలగు లోహములను వాడు పరిశ్రమలకు అత్యావశ్యకమైనది. అజాక్సు మెరుగుకాగితాలు, ఎమరి కాగితములు, ఎమరి గుడ్డలు, గార్నెట్ అజాక్సుపేపరులు, ఉపయోగింపదగినవి.

మీకు కావలసిన మెరుగుకాగితములకు, ఎమరిపేపర్ బెల్టింగు టేపులు మొదలగు వాటికి మార్షల్ కంపెనీవారికి వ్రాసుకొనుడు.

సోల్ ఏజంట్లు:

మార్షల్ సన్సు అండ్ కో, (ఇండియా) లిమిటెడ్.

మెకానికల్ అండ్ ఎలక్ట్రికల్ ఇంజనీయర్సు,

మార్షల్ బిల్డింగు, - - - మదరాసు.

ప్రకటన

నాచేతి తోలుసంచి 25-1-43 తెల్ల వారగట్ట బెజవాడవద్ద కలకత్తా మెయిల్లో మరిచిపోయినాను. దొరికినవారు ఈక్రింది చిరునామాకు వ్రాయ ప్రార్థన. I. R. K. Sastry, Special Correspondent, Andhra Patrika, Gudivada.

టెండరులు

తూర్పుగోదావరి జిల్లాబోర్డు వారి రోడ్లు సంరక్షణ పనులకు 1943-44 సం॥ నకు నీలువేసిన టెండర్లు కాకినాడలోని జిల్లాబోర్డు యింజనీరుగారి ఆఫీసులో 2-2-43 తేదీ సాయంత్రము 4 గం॥వరకు తీసుకొనబడును. టెండరు కాగితములు తదితర వివరములను గురించి యే దినమున నైనను జిల్లాబోర్డు యింజనీరుగారి ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును.

కాకినాడ, 22-1-43. | బి. నారాయణమూర్తి, తూ॥గో॥ జిల్లాబోర్డు యింజనీరు

కావలెను

డిల్లీ, సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చి, డైరెక్టరు ఆఫీసులో పని చేయుటకు వలసరు నిపుణులను పేస్ట్రీ శాస్త్రవేత్త అందులో మన్గరు తర్ఫీదుపొంది, అనుభవముగల మెషినిస్టులై యుండవలెను. వారు లేతులు, మిల్లింగు యంత్రములు, పేపింగ్ యంత్రములు మొదలగు యంత్ర పనిముట్లతో నైపుణ్యముగా పనిచేయగలిగి యుండవలెను. తర్ఫీదు నొంది, అనుభవము గల ఒక మోటారు మెకానిక్కు డ్రైవరు కావలెను. మన్గరు మెకానిక్కులకు వారి శక్తిసామర్థ్యములనుబట్టి రోజుకూలిపద్ధతుల పైన జీతము నిర్వబడును. మోటారు మెకానిక్కు డ్రైవరునకు నెలకు రూ 60/- ల జీతము నిర్వబడును. అనుభవము, తర్ఫీదు, వయసు, కావలసిన కూలీ మొదలగు పూర్తి వివరాలను తెలుపుచు యోగ్యతాపత్రము తేదీ మైనయుండిన, వాటికాపీలతో, 1943 సం॥ ఫిబ్రవరి 1 వ తేదీలోపుగా, డైరెక్టరు, సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చి, యూనివర్సిటీ బిల్డింగ్సు, డిల్లీకి చేరునట్లు దరఖాస్తులు పంపుకొనవలెను.

ఉచితం
రంగులను వాడకండి

కలరాటెల్. ఇది ఒక సన్యాసిచే నేదశాస్త్రానుగుణ్యంగా పరిశోధింపబడిన ఒ॥ అపూర్వమైన ప్రసాదం. స్నానానంతరం మామూలుగా కొబ్బరినూనె రాచినట్లుగా దీని తలకు రాచుకొనవచ్చును. దీనితో మీ తెల్లజుట్టుకలు మామూలుగా నల్లబడును, మళ్లీ తెల్ల వెంట్రుకలు రావు. మెదడుకు, కండ్లకు ప్రశస్తమైన టానిక్కు. వెల సీసా 1-కి రూ. 1-15-0 మాత్రమే. పోస్టేజి అదనము

ఉచితం: ఈసీసాను కొనువారు ఒక ఫాన్సీ మ్యూట్ రిస్టువాచ్, ఒకతులం న్యూగోల్డు ఉచితంగా పొందగలరు. గీటురాతిపై అసలు బంగారంలాగే కరుగును. 3 సీసాలు రు. 5. 3 సీసాలు కొనువారు 3 మ్యూట్ రిస్టువాచీలు, 3 తులాల న్యూగోల్డు ఉచితంగా పొందగలరు.

KAILASHPATI AUSHADHALAYA, P B. 232, (A. Pt. M.) LAHORE.

శ్రీశైలము మహాక్షేత్రం
శివరాత్రి వుత్సవం

శ్రీశైలక్షేత్రమందును, పెద్దచెరువు శిశేశ్వరమందును నీటివసతి చక్కగనున్నది. యాత్రికుల సౌకర్యార్థమై బస ఆరోగ్య వసతులు కుదిర్చి ఆహారపదార్థముల నమ్ముటకు తగు ఏర్పాట్లు చేయబడుచున్నవి.

కర్నూలు నంద్యాలనుండి పెద్దచెరువు చేరుటకు మోటారు బస్సు కార్లు చాలా తక్కువగనంకునుక. కావున యాత్రికులు యెడ్లబండ్లపైన ప్రయాణము చేయవలసి యుండును.

శ్రీ భ్రమరాంబ మల్లికార్జునస్వామివారి కల్యాణవుత్సవం జరుపుటకు దివ్యమైన టెండు మండపోత్సవము చేయించబడినది.

పాణ్యం రామయ్య,
శ్రీశైల పరిపాలన సంఘాధ్యక్షుడు.

సవామేహం, మేహ పొడలకు
పాలసుగంధితైలం

సవామేహము, మేహ పొడలు, మచ్చలు, చర్మరోగములు, కీళ్లనొప్పులు మొదలగు వాటికి ఖండించుటలో సర్వోత్తమం.
20 తు॥ డబ్బి రు 1-8-0. వి. పి. రు 0-7-0.
పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదసమాజం, పెరిదేశి, నెల్లూరుజిల్లా.

గంటలపంచాంగం

చిత్రభాను సం॥ పుష్య బ॥ సప్తమి
1943 సం॥ జనవరి 28 గురువారం
సూ॥ స రా 10-20 చి సా 6-31 వర్జ్యం రా 11-59 మొ 1-33 తె.
బు॥ అష్టమి జనవరి 29 శుక్రవారం
సూ॥ అ రా 9-14 స్వా సా 6-7 వర్జ్యం రా 11 31 మొ 1-4 తె.

ఆంధ్రపత్రిక
1943-వ సం॥ జనవరి 27 తేది
బుధవారము

సంస్కృతముపై దాడి

గుంటూరుజిల్లాబోర్డు ఉన్నత పాఠశాలలనుండి సంస్కృతభాషను తొలగించుటకు స్పెషలు ఆఫీసరు నిశ్చయించె ననియు, మూడు ప్రదేశములయందు తప్ప, మిగతా పాఠశాలలన్నిటియందును ఈనిర్ణయము రాబోవు వత్సరమునుండి అమలు లోనికి వచ్చుననియు చీరాలనుండి మా విలేఖరి పంపినవార్త నిన్నటి పత్రికయందు ప్రకటింపబడెను. బోర్డుయొక్క ఆదాయవ్యయముల సరిపుచ్చుటకుగాను స్పెషలు ఆఫీసరుగా రిట్టి చర్యకు గడంగిరని తెలియుచున్నది. ఆయవ్యయముల సరిపుచ్చవలసిన అవసరము నెవరును గాదనరు. అందుకుగాను, అత్యవసరములు గాని వ్యయముల తగ్గించు టుచిత మని గూడ అంగీకరింతురు. కాని, అట్టి తగ్గింపులవలన, బోర్డు నిర్వహింపవలసిన ప్రాథమిక ధర్మములకు గాని, పర్మెంటు ఏర్పాటులకు గాని భంగము గలుగకుండ జూచుట బోర్డు నిర్వాహకుల ప్రథమలక్ష్యముగ నుండవలెను.

ఆ దృష్టితో చూచినచో, గుంటూరుజిల్లాబోర్డు ప్రత్యేకాధికారి చర్య, ఏమాత్రమును సమర్థనీయమైనది గాదని చెప్పకతప్పదు; సంస్కృతము, ఆంధ్రభాషకు చూత్రుళ్ళ వంటిది. సంస్కృత భాషా పరిచయము లేనిది, ఆంధ్రభాషా పాండిత్యము నలవరచుకొనుట అసాధ్యము. భారత విజ్ఞానమును, సాంఘిక మతసంప్రదాయములను సరిగ దెలిసికొనుటకు గూడ సంస్కృత భాషాపరిచయ మవసరము. అందుచే, ప్రభుత్వమువారిరాష్ట్రమున, సెకండరీ పాఠశాలల యందు సంస్కృతమును పఠనీయాంశములలో నొకటిగ నిర్ణయించిరి. ఇదిగూడ సంతృప్తికరముగ లేదనియు, సంస్కృతమును, మాతృభాషవలెనే నిర్బంధపఠనీయముగ నొనర్పవలె ననియు గూడ చాలమందివిద్యావేత్తలును ప్రజలును గోరుచున్నారు. అట్టివో గుంటూరు స్పెషలు ఆఫీసరుగారు, అసలీ భాషనే పాఠశాలల నుండి తొలగించుట కంటె విపరీత ముండదు. ఈ చర్యవలన, సంస్కృత భాషను అభ్యసింప గోరు విద్యార్థులు చాల చిక్కుపడెదరు. సెకండరీవిద్యావిధానము పూర్తియగు వరకును గూడ, సంస్కృత భాషాభ్యాసమున కీ పాఠశాలలో వీలుండనను కారణముచే, కొందరు విద్యార్థులిదివరకే తమ తరగతులయందా భాషను పఠించు చుందురు. ఇపు డాకస్మికముగ వా రాభాషను వదలివేసి, వేరొక శాస్త్రము నభ్యసించవలె ననినచో ఎంతకష్టమో యూహించుకొనవచ్చును. ఇది గాక, హైస్కూలులో విద్యను ముగించిన పిమ్మట కళాశాలల యందు జేరదలచిన యువకులు గూడ ఈ నిర్ణయమువలన చాల చిక్కుపడవలసి యుందురు. సంస్కృతభాషాపరిచయమున్న నేదప్పు, కలాశాలలలో కొన్ని శాస్త్రముల నభ్యసించుట సులభము గాదు. బోర్డువారిపుడు తమ పాఠశాలలలో సంస్కృతమును తొలగించుటవలన, ఉత్తరోత్తర అచటి విద్యార్థుల, విద్యోపార్జనకు గూడ ఆటంకము గల్గుచున్నది. ఈ విషయములను గమనించి, స్పెషలు ఆఫీసరుగారు తమ నిర్ణయమును మార్చుకొనెదరనియు, వ్యయమును తగ్గించుటకు తమ ఖడ్గమును, ఇపుడే అంతమాత్రముగ నున్న సంస్కృత విద్యాసౌకర్యములపై ప్రయోగింపక ఇతర మార్గముల నన్వేషింతురనియు నమ్ముచున్నాము.

ప్రభుత్వమువారు గూడ, ఈ విషయమున జోక్యము గల్గించుకొని, జిల్లాబోర్డులకు స్పష్టమగు సూచనల గావించవలసియున్నది. ఇంతవరకును బోర్డు పాఠశాలలస్థితి "ఎవరికి పుట్టిన బిడ్డరా—" అనునటు లున్నది. బోర్డుల ఆదాయవ్యయములయం దేమాత్రపు లోటు ఏర్పడినను, దానిని సరిపుచ్చుటకు, వారికత్తి పాఠశాలలపైనను, ఉపాధ్యాయులపైనను నే పడుచున్నది. ఈ వత్సరమున్న పాఠశాల మరువత్సరముండునను నమ్మకములేదు. ఇపు డున్న ఉపాధ్యాయులు ఇకమీద గూడ నుందురను నిశ్చయములేదు. బోర్డు ఆదాయమున లోటుగల్గినచో, మొదట ఉపాధ్యాయులవేతనము లే తగ్గింపబడును. వీరిస్థితి "దినదినగండము నూరేండ్లాయుస్సు" అనునటు లున్నది. ఇట్టి పరిస్థితులలో, సౌష్ఠవమగు విద్యావ్యాప్తి ఎంత దుస్సాధ్యమో వేరుగ చెప్పనక్కరలేదు. ప్రభుత్వమువారు, బోర్డు పాఠశాలల వ్యయమును, ఆదాయముపై ప్రథమగు 'చార్జి'గ నిర్ణయించి, గత్యంతరము లేకపోయిననే దప్ప, విద్యాసౌకర్యముల తగ్గింపరాదని స్పష్టముగ ప్రకటించిననే గాని, బోర్డునిర్వాహకులు తమ పద్ధతుల మార్చుకొనునటుల కనుపింపదు.

అభినందనాలు

రాజమహేంద్రవరంలో జరగబోయే 23-వ ఆంధ్రమహాసభకు శ్రీ విజయనగరం మహారాజకుమార్ సర్ విజయానంద గజపతిగారినే అధ్యక్షులుగా వరించి ఆంధ్రులు సర్ విజయాగారిపైన తమకుండే భక్తి విశ్వాసాలు మరోసారి ప్రకటించుకున్నారు. ఇందుకు మహారాజకుమార్‌గారికి మా మనఃపూర్వకమైన అభినందనాలు. ప్రభువంశంలో పుట్టి, ఆగర్భశ్రీమంతులై వుండి, ఇలాంటి ప్రజోద్యమాలు నడిపించటానికి నడుంకట్టినవారు మన జమీందారుల్లోనూ, సంస్థానాధీశుల్లోనూ చాలా కొద్దిమందే వున్నారు. ప్రజాహిత తత్పరమతులు రాజప్రాసాదాల్లో భోగలాలసులై పొద్దులు పుచ్చలేరు. సర్ విజయానంద గజపతిగారి మాతృదేశాభిమానమే వారిని గాంధీభక్తుణ్ణిగా, ఆంధ్రోద్యమ నిర్వహణదక్షుణ్ణిగా చేసింది. ఇప్పటి దేశ కాలపరిస్థితుల్ని బట్టి, యుద్ధము గిసేవరకైనా ఆంధ్రరాష్ట్ర స్థాపనకు కొంత కాలయాపన అనివార్యమే నని తోస్తుంది. ఐనప్పటికీ ఈ లోపుగా ఆంధ్రాభ్యుదయం కోసం ఆంధ్రు లేమరక చేయవలసిన పను లెన్నో వున్నై. అలసభావం చేతనూ, ఐకమత్యం లేకపోవటం చేతనూ, తగినంత ఆందోళన చేయలేకపోవటం చేతనూ ఆంధ్రులు కనేక విషయాల్లో అన్యాయాలు జరుగుతూ వుండటం కళ్లారా చూస్తూనే వున్నాం. ఆంధ్రమహాసభ సజీవమై, చైతన్యంతో, అప్రమత్తతతో ఆంధ్రులందరి తరఫునా కృషిచేసినట్లయితే ఆంధ్రాశయాలకు ఇంత దెబ్బ తగలదు. ఆంధ్రోద్యమనిర్వహణంలో సర్ విజయాగారికి సకలాంధ్రదేశమూ సహాయపడాలనీ, సర్ విజయాగారి హయాంలో పలనే ఆంధ్రుల ఆప్తితాలు చాలావరకు నెరవేరుతా యనీ మా ఆశయం.

కుర్స్కు వంకకు సోవియటు సేనలు

జర్మను విమానబలము చాలా సన్నగిల్లినది

స్టాలిన్గ్రాడురంగంలో శత్రువినాశము పూర్తియైనట్లే

మాస్కో, జనవరి 26:—

వరోనెజునుండి పడమరగా రైలుమార్గముమీదుగా కుర్స్కువంకకు రష్యనుసేనలు ముందుకు సాగుచున్నవి.

వరోనెజురంగం

వరోనెజుకు నైరుతిగా వాల్యూకీలో నున్న గోలికోవుగారి రష్యనుసేనలు పడమరగా ఖార్కోవు వైపుకును, వాయవ్యముగా వరోనెజు-కుర్స్కు రైలుమార్గము వైపుకునుపోవుటకు ఇటీవల ప్రారంభించెను.

వరోనెజును శత్రువు ఖాళీచేసినకారణం

వరోనెజుకు సమీపమున వరోనెజు-కుర్స్కురైలుమార్గము రష్యనుహస్తగతమయినచో వరోనెజుపట్టణములోని తమ సేనలు చుట్టుముట్టబడును. అట్టి దిగ్బంధము నుండి తప్పించుకొను నిమిత్తము ముందుగా ఆపట్టణమును జర్మనులు ఖాళీచేసిరి. అందుకు ఇంతకన్న ఇతరకారణము లేదు.

ముఖ్యమగు జర్మనుసప్లయిమార్గము

జర్మనీనుండి కుర్స్కుమీదుగానే శత్రువుకు ఈరంగమునకుసప్లయిలువచ్చుచున్నవి. ఈరంగమున ఇంతవరకు వైదీలైన శత్రుసైనికులసంఖ్య 75వేలకు తగ్గదు.

శత్రునిశ్చయము

రాస్టావు, వారాషిలావు గ్రాడు, కూపియాన్స్కు, ఖార్కోవు, బియల్గరాడ్, కుర్స్కులమీదుగా పోవుగీతను సమీపించుచున్న రష్యనుసేనకు, యుద్ధతీవ్రతను పురోగమనవేగమును ఏమాత్రమును తగ్గింపకూడదని పైకుండి ఉత్తరువులు వచ్చినవి. ఇచ్చటనైనను దానిని నిలువరించవలెనని శత్రువు గట్టిపట్టుదలతో నున్నాడు. శత్రువు బలహీనమైయున్న ఈ సమయమే గొప్ప యుద్ధము సాగించుటకు మంచి సమయమని రష్యను లుత్సాహభరితులై యున్నారు.

ఖార్కోవు కూపియాన్స్కుల మధ్యగల లోజ్నో అలెజాండ్రవస్కి పట్టణమును వారు తమవశము గావించుకొనిరి.

రష్యనుసు తంత్రము

వరోనెజుకు పడమర కుర్స్కు రైలుమార్గమును రష్యనులు సమీపింపజొచ్చిరి. వరోనెజుపట్టణములో తూర్పు వైపునుండి జారబడిరి. శత్రువుకు తూర్పు దిక్కునుండి పతిత్తి యెక్కువయ్యెను. పట్టణమునకు పడమరగా కుర్స్కు రైలుమార్గమును రష్యనులు చేరుకొని అటువైపు ఉత్తరాదు బిగియకముందే ఆ వైపుగా పారిపోవుట శ్రేయస్కరమని శత్రువు తలపోసెను. రష్యనుల బలశౌర్యములతోపాటు వారి తెలివితేటలు గూడ ఈ యుద్ధములో బాగా వెల్లడియగుచున్నవి.

వరోనెజు-రాస్టావు రైలుమార్గమున వరోనెజునుండి, డాన్ నెట్జునదీ సంగమస్థలము వరకు శత్రురహిత మొనరింపగలుగుట సామాన్యకార్యమని అనుకొనరాదు.

మాస్కోకు అపాయము తప్పినది

వరోనెజునుండి మాస్కోపై దెబ్బకొట్టుటకు వేసవికాలములో శత్రువు విపరీతమగు సన్నాహములు చేసెను. అట్టి ప్రయత్నమును ఇక తలపెట్టుట కైనను వీలుండదు.

మరికొన్ని జర్మనుసేనలకు ముప్పు

దక్షిణ రష్యాలో అపజయము పాలైన 102 శత్రు డివిజనులతోపాటు, మరికొన్ని శత్రు డివిజనులు వరోనెజునుండి కుర్స్కుకు వచ్చు రష్యనుల చేతిలో మడింపనున్నవి. 600 మంది శత్రుసైనికు లొకచోట బాతులైరి.

రాస్టావు రంగం

మజ్డాకు-రాస్టావు రైలుమార్గము మీదుగా వాయవ్యముగానూ, సాల్స్కు-నుండి బ్రాంచి రైలుమార్గము మీదుగా పడమరగానూ, వరోనెజు-రాస్టావు రైలుమార్గము మీదుగా దక్షిణముగానూ రాస్టావుపంకకు పయనము సాగించు మూడు రష్యనుసేనలును శత్రువుకువారింపజాలనివిగానున్నవి.

సాల్స్కునుండి పడమరగాపోవు బ్రాంచి రైలు మార్గముమీద 25 మైళ్లు ముందుకు సాగిన రష్యనులు రాస్టావుకు ఇంకను 75 మైళ్లదూరములో నున్నారు.

కాకససు రంగం

మజ్డాకు-రాస్టావు రైలుమార్గమునగల టిఖారెట్స్కుకు 35 మైళ్ల తూర్పున బియలయార్గ్లినా రష్యనుల స్వాధీనమైనది. ఈ రైలుమార్గము ననుసరించి రాస్టావుమీదుగా తప్పితే, కాకససులోని శత్రుసేనలు తప్పించుకొనుటకు వీలులేదు. టిఖారెట్స్కును దాటిన తర్వాతనే ఇవి రాస్టావు చేరుకొనవీలగును. టిఖారెట్స్కువద్దనే రష్యనులు అడ్డుతగిలినచో, వీటి ఆశ అడుగంటును.

టిఖారెట్స్కుకు ఇంకను దక్షిణమున క్రాపాట్కినుండి రష్యనులు పట్టుకొనినచో, తప్పించుకొని పోదలచిన జర్మను సేనలకు అచ్చటనే అడ్డు ఏర్పడును. క్రాపాట్కినుకు తూర్పున 30 మైళ్ల దూరమువరకు రష్యనులు వచ్చియున్నారు. క్రాపాట్కినువద్ద కలియ రెండు రైలుమార్గముల మీదను ముఖ్యస్థలములు పట్టుపడినవి.

జయించినంతవరకు రైలుమార్గములను రష్యనులు స్వేచ్ఛగా ఉపయోగింపగలుగుచున్నారు.

ఒకచోట శత్రువు నిర్మించిన ఘనమైన రక్షణలు త్రుటిలో భగ్నమయ్యెను.

స్టాలిన్గ్రాడు రంగం

డాన్‌వాల్గా, జనవరి 26:—

స్టాలిన్గ్రాడు రంగంలో డాన్‌వాల్గాల మధ్య మధ్యతామచుట్టుముట్టిన శత్రుసేనలో 40 వేలమందిని పరిమార్చి 28 వేలమందిని వైదీలుగా పట్టుకొన్నట్లు రష్యను ప్రకటనలోకలరు.

12 వేలమంది శత్రుసైనికులు మాత్రమే ఇంకను మిగిలియున్నారు. వీరిలోకొందరు స్టాలిన్గ్రాడున కుత్తరమునను కొందరు స్టాలిన్గ్రాడు మధ్యభాగమునను చిక్కుపడిపోయిరి. ఈ రెండుచోట్ల మధ్య చాలా దూరముగలదు. విడిగా రెండుచోట్లలో నున్న ఈ 12 వేలను నాశనము చేయుటకు రెండుమూడు రోజులకన్న ఎక్కువ పట్టదని రష్యనుప్రకటన లెక్కవేయుచున్నది.

యుద్ధసామగ్రి నష్టం

1297 టాంకులును, 2978 ఫిరంగులును 523 విమానములును శత్రువుచేతినుండి రష్యనుల చేతికిమారెను.

జర్మను విమానబల నాశనము

వరోనెజునుండి కాకససు పడమటిభాగములోని క్యూబానువరకు గల 600 మైళ్ల పొడుగు ప్రదేశము ఒక మహాయుద్ధరంగముగా నున్నది. రాస్టావు ఖార్కోవు కుర్స్కులలోనున్న జర్మనుసేనలు, తమకు విమానసహాయము ఎప్పుడు వచ్చునా అని నోళ్లు తెరుచుకొని ఎదురుచూచుచున్నవి. కాని ఆ మాశ ఫలించు సూచనలు కనబడవు. రెండునెలలముందు స్టాలిన్గ్రాడునుండి దక్షిణ కాకససువరకు నిరంతరము మార్మోగుచుండిన శత్రు విమానతండములలో అనేకము ధ్వంసమైనవి. సుమారు వెయ్యి రూపులేకుండపోయెను. అందువల్ల కాకససులో ఇప్పుడు రష్యను విమానములను చెదరకుటకు శత్రువిమానములు సాహసించుట లేదు. మిగిలియున్న శత్రువిమానముల సంఖ్యయు చాలా తక్కువే. బాంబులు వేయగల జర్మను బాంబరు విమానముల సంఖ్య మరీ తక్కువ. అందువల్ల జర్మనులు ఫాక్వుల్సు విమానములను బాంబరులుగా మార్చుచున్నారు. ఇటీవల అనేక శత్రువిమానములు విమానాశ్రయములలో చిక్కిన సంగతి సుప్రసిద్ధము. వాటికి ఎసరుటకు పెట్రోలు లేకుండుటే ఇందుకు కారణము.

కాని రష్యను విమానము లట్టి దురవస్థలో లేకపోవుటవల్ల రష్యను సైనికపురోగమనమున కన్ని విధముల తోడ్పడగలుగుచున్నవి. పారిపోవు శత్రుసేనకు చెదురు గదురు జేయుచున్నవి.

శత్రు నౌకానష్టం

రష్యను యుద్ధనావలోక డిస్ట్రాయరును, రష్యను విమానము లొక 10 వేల టన్నుల సైనికనావను ముంచివేసెను.

టి. జి. రుదర్‌ఫోర్డు
ఫిబ్రవరి 3 వ తేదీని బీహారు గవర్నరు పదవి స్వీకరింతురు

పాట్నా, జనవరి 26.—

మదరాసు గవర్నరు సలహాదారుడుగా నున్న టి. జి. రుదర్‌ఫోర్డుగారు బీహారు గవర్నరు పదవిని ఫిబ్రవరి 3 వ తేదీని స్వీకరింతురని తెలుస్తున్నది. బీహారు గవర్నరు సర్ థామస్ స్టీవర్టు గారు సెలవుమీద వెళ్తున్నారు.

మదరాసులో
చవుక బియ్యందుకాణాలు

మదరాసు, జనవరి 26:—

కలక్టరు మాస్టరు మనుగారు నేడుదయం ఐదుచోట్ల చవుక బియ్యందుకాణాలు ప్రభుత్వంవారి ఉత్తరువు ప్రకారం తెరచిరి. చాకలిపేట, చూళయి, ఒటారి, మైలాపూరు పెక్కుమంది జనంవచ్చి కొనిరి. కొంతసేపు కలక్టరుగారే స్వయంగా రూపాయికి 2¾ పడి చొప్పున ఉప్పుడుబియ్యం విక్రయించిరి.

మదరాసు నగరంలో బియ్యం కొలతప్రకారం విక్రయించడానికి యేర్పాటుచేసినచో ఎట్లుచేయాలో పద్ధతి నిర్ణయించుటకు ఒక ఫాక్టఫైండింగు కమిటీని నియమించుట గూర్చి అధికారులు నిర్ణయించుచున్నారు.

కొనుగోలు ఉద్యోగులు

ఇదివరకున్న బెజవాడ, తంజావూరులందు యిద్దరు కాక, నెల్లూరు, తిరుచునాపల్లి, తాడేపల్లిగూడెములందు వచ్చేనెల నుండి క్రొత్తగ ధాన్యం కొనుగోలు ఉద్యోగులను నియమించుటకు ప్రభుత్వమువారు నిశ్చయించిరి.

ధాన్యం, బియ్యం యెక్కువగ ఉన్న జిల్లాలనుండి యితర చోట్లకు సరకు ఎగుమతిచేయుటకు వీరి అనుమతిపొందవలెను. సరకు తక్కువగనుండు జిల్లాలకు ఎంతెంతకావలసియుండునో కోటా సివిలుసప్లయిసు కమిషనరు నిర్ణయించును. వచ్చినసరకును పంపే జిల్లా ఉద్యోగులు నిర్ణయించినధరలకు తమకెట్లు వీలుగా చవుకగా వుంటే ఆ పద్ధతిని తెప్పించుకొని ఆ ఖర్చులు చేర్చి జిల్లా అధికారులు విక్రయం ఎర్పాటులు చేయవలెను.

ఇప్పుడు ప్రత్యేకవ్యక్తులు స్వంత ఉపయోగానికి బస్తాలు తెప్పించుకోవచ్చును. ఇకముందు అవసరమయితే యీ సౌకర్యం కూడా తొలగించబడును.

శ్రీ॥ శే॥ కె.
దైవశిఖామణి మొదల్యారు

దివానబహదూరు కె. దైవశిఖామణి మొదల్యారుగారు, పించనుగైకొన్న కోఆపరేటివు రిజిస్ట్రారు 63 ఏట త్యాగరాయనగరంలో స్వగృహమునందు గుండె జబ్బుతో అకస్మాత్తుగా నేడు మధ్యాహ్నము చనిపోయిరి. వీరికి భార్య, యిరువురు కుమారులు, యిరువురు కుమార్తెలు గలరు.

పరిశ్రమల డైరెక్టరు

మదరాసు, జనవరి 26:—

ఏ. ఖలీలి ఐ. సి. యస్. గారు మదరాసుప్రభుత్వ పరిశ్రమల శాఖ డైరెక్టరుగా సెలవుమీదవెళ్లే శ్రీ పి. మాధవమీనన్ గారి బదులు నియమింపబడిరి.

కడపజిల్లా బోర్డు
పునరుద్ధరణ

మదరాసు, జనవరి 26:—

కడపజిల్లాబోర్డు 1942 సెప్టెంబరులో రద్దుచేయబడినది. తిరిగి 27 గురు సభ్యులతో పునరుద్ధరణం జరగాలని ప్రభుత్వంవారు తీర్మానించిరి. అందు ముస్లిములకు 3, క్రైస్తవులకు 1, స్త్రీలకు 2, షెడ్యూల్డు తరగతులు, 3, యూరోపియనులకు 1 స్థానం ప్రత్యేకించిరి. నేడు స్పెషలు ఆఫీసరు కలక్టరికి బోర్డువ్యవహారములు ఒప్పగించును.

ఈ క్రిందివారు సభ్యులుగ నామినేటు చేయబడిరి:—

శ్రీయుతులు (1) టి. చెన్నారెడ్డి; (2) రాజు సుబ్బారెడ్డి; (3) కోట పాపయ్యశ్రేష్టి (4) రెడ్డన్న, (5) పి. వెంకటశేషయ్యశ్రేష్టి (6) రావు బహదూర్ వి. విచ్చయ్యపంతులు (7) ఆర్. చిన్న ఎల్లారెడ్డి; (8) యస్. నారాయణరెడ్డి; (9) బత్తల బాలయ్య; (10) కే. రాఘవాచార్యులు, (11) యం. నాగమల్లారెడ్డి; (12) ఉప్పలూరు ఫిరాన్‌సాహెబ్, (13) టి. శేషయ్య; (14) పి. చలమారెడ్డి; (15) ఎ. సుబ్బరామిరెడ్డి; (16) సి. గురవిరెడ్డి; (17) హకీం మౌలానా సాహెబ్, (18) సయ్యద్ అబ్దుల్ ఖాదర్ సాహెబ్, (19) సయ్యద్ నబీర్ మొహదన్, (20) డాక్టరు ఐ. పి. ఐ వీరయ్య, (21) టి. పెంచెలయ్య, (22) జె. నరసింహులు, (23) బి. విచ్చయ్య; (24) రెవరెండు పి. ఆర్ యాంపన్, (25) శ్రీమతి బి. కోటమ్మ, (26) శ్రీమతి కె. సుబ్బమ్మ.

రూజువెల్టు - చర్చిలు
సమావేశం

(1-వ పేజి తరువాయి)

చున్న ఏర్పాటులనుగూర్చి చియాంగుకై షేకుకు తెలియజేయబడెను.

స్వదేశాలకు వెళ్లిరి

రూజువెల్టున్నూ చర్చిలున్నూ కలిసి నిర్ణయించిన యుద్ధతంత్రవ్యూహములు ఇక అమలుపరచబడును. అందుకొరకై ఉభయులును ఎవరిదేశములకు వారువెళ్లిరి.

సేనాధిపతుల నియామకంగూర్చి ఊహలు

న్యూయార్కు, జనవరి 26:—

ఐరోపా, మధ్యధరా యుద్ధరంగములకు త్వరలో మిత్రమండలి సేనాధిపతులను నియమించు విషయమై అమెరికాపత్రికలు నేడు ఊహలు గావించినవి. జనరల్ ఆలెగ్జాండర్, జనరల్ ఎసెన్‌హోవర్, జనరల్ మార్షల్ గార్ల పేర్లను చాల పత్రికలు సూచించినవి. యూ-బోటు ఉపద్రవము నెదుర్కొనుటకై మిత్రమండలివారు గావించు యేర్పాట్లకు ప్రధానాధికారిగా సర్ పర్సీ నోబిల్ నియమింపబడునని రేడియో వ్యాఖ్యాతలు తలచిరి.

ఉత్తర ఆఫ్రికా పరిపాలకుడుగా జనరల్ కాట్రో నియమింపబడునని న్యూయార్కు పోస్టు వ్రాసెను.

ఫిలిప్సుగారు

ఢిల్లీ, జనవరి 26:—

అమెరికా అధ్యక్షుని రాయబారి ఫిలిప్సుగారు నేడు భారత మితవాద సభాధ్యక్షులగు సర్ బి. పి. సింగురాయిగారితో భారతీయ పరిస్థితులగూర్చి చర్చించిరి. ఫిలిప్సుగారు జైప్రాయిగారిని, డా॥ అంబేద్కరుగారిని కూడ నేడుచూచిరి. వారు 1 వ తేదీ పంజాబుపోయి 8 వ తేదీ ఢిల్లీవచ్చి జిన్నాగారిని చూతురు.

బెంగ్లూరులో కేషనింగు

బెంగుళూరు, జనవరి 25:—

బెంగుళూరులో బియ్యము, రాగులు, చక్కెర, కిరసనునూనె రేషనింగు స్కీము యీ వారమునుండి అమలులో వచ్చెను.

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జనవరి 27:—		1-0 ఇం.
పవరను 1-కి	(బోకు ధర)	48-12-0
పవరను 1-కి	(చిల్లర ధర)	48-14-0
పెట్లా బంగారు	(తులం)	63 3-6
గోల్డు మూసా తులము 1-కి		65-10-6
సీమవెండి తులము 100-కి	(కిలో)	100-12-0
వెండి తులం	1-కి	1-0-3

ఎం. అండ్ ఎస్. ఎం. రైల్వే
మెయిన్ టెనెన్సు కాంట్రాక్టులకు టెండర్లు.

I. యీదిగువ సెక్షనుల మెయిన్ టెనెన్సుకు, చీఫ్ యింజనీరుగారు టెండర్లు కోరుచున్నారు.

(1) అర్కోణానికి పడమరగా 44/5-6 మైలునుంచి రాణిపేట, కోలార్ గోల్డుఫీల్డు బ్రాంచీలు కూడ చేరి, బెంగుళూరు సిటీవరకు.

(2) బెజవాడ మచిలీపట్టణం, నడివాడ-భీమవరం, నిడదవోలు-నరసాపురం బ్రాంచీలుకూడ చేరి బెజవాడనుంచి-తాడేపల్లిగూడెంవరకు.

II. పైన తెలిసిన రెండు సెక్షనులకు ఒక్కొక్క సెక్షనుకు ప్రత్యేకముగా టెండర్లు పంపవలెను. టెండర్లు నిర్ణీతఫారములో ఉండవలెను. అవి ఒక్కొక్క సెక్షనుకు రూ. 10/-లు చొ॥ మద్రాసు, చీఫ్ యింజనీరుగారి ఆఫీసులో చెల్లించి తీసికొనవచ్చును. మరియు ది 22-2-1943 వ తేదీన మధ్యాహ్నం గం. 12 ల మించకుండ మద్రాసు చీఫ్ ఇంజనీరు ఆఫీసులో చేరులాగున టెండర్లు దాఖలు చేసుకొనవలెను. నిర్ణీత ఫారములో లేని టెండరు విచారింపబడదు

III. టెండరు ఒకసంవత్సరము వరకు మాత్రమే చలామణియగును. టెండరు చేయబడిన రేట్లపైన తాత్కాలిక హెచ్చింపు లేమియు అంగీకరింపబడవు.

రెడ్డి అండ్ కో, (రిజిష్టరు) వారి
కుష్టు - సుఖ - చర్మ - బొల్లి

బొమ్మనములు ఏల ప్రశస్తమైనవి? 22 సంవత్సరములు అనుభవముండుటచే. ఇట్టి దీర్ఘవ్యాధులకు మొట్టమొదట చికిత్సకనిపెట్టి, వేలకు వేల రోగులను ఆరోగ్యవంతులుగా చేయుటచే.
వివరములకు:—
రెడ్డి అండ్ కో, (రిజిష్టర్డు) గోపాలపురము, (వయా) తణుకు, తూర్పుగోదావరిజిల్లా.

వసంతకుసుమాకరము
రసాయనము ప్రమేహరోగములకుమంచిది
తు 1 కి రూ 30.
ఆర్ రసాయనశాల, ముక్త్యాల

పునర్జన్మ

శ్రీ శుభంలో ప్రసవము సహజమైనా ఆ శిశువు గనక, నల్ల నుచ్ఛిత్రమునా వుంచకుండా అది పునర్జన్మ మెత్తడమన అంటాము.

కాని గర్భగోళము మొదలుగాని యున్నతులకును లోను కాకుండా భ్రమణాన్నుండి నిండుఆరోగ్యంతో వుండి వాటి మొదలుగల శిశువులు వుండవు.

శ్రీలంకురాలనిన ఆ నిండుఆరోగ్యాన్ని "అరుణ" మెల్లగేళల చేరూపస్తుంది; పక్షంకావారికి అవసరమైన ఆ ఆరోగ్యాన్నిచ్చుటలు ప్రబలంచి సుప్రసవానికి ముఖ్యమైన అ బలాన్ని ధ్యాన్నిచ్చి కలుగ చేస్తుంది. శ్రీకరమిత్రము అనగ.

[అరుణ అన్ని పోట్లను కొనవలెను]

ప్రసిద్ధి
డా॥ గోపాలాచార్యులవారి

ఆయుర్వేదాశ్రమము మద్రాసు

నూరు సంవత్సరముల ప్రసిద్ధి



నరముల బలహీనత ధాతునష్టం మలబద్ధం నీరసముకు

ఈశ్వర్యస్ రత్నపురుష లేహ్యం

నే సేవింపుడు.

అంతటి కెమిస్టులవద్దను దొరకును.

ఈశ్వర ఫార్మసీ, పో. బా. 127 మదరాసు.

కారణం:

రకానికి, రుచికి, సువాసనకు, అధిక ద్రవానికి, యిని అసమానములు.

మిగత వివరములకు మెయిల్ ఆర్డరులకు దిగువ అడ్రసుకు వ్రాయుడు

పరసూస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ

హెడ్డాపీస్, సేలం.

MNK.14.TG.

కర్నూలులో చిల్లరకు ఇబ్బంది

చిల్లరకై సోదాలు-కేసులు

(మా విలేఖరులవద్దనుండి)

కర్నూలు, జనవరి 25:—

కర్నూలులో చిల్లర నాణెములు దొరుకుట అతి దుర్లభమైపోయినది. మార్కెట్టు, వీధులు దుకాణములు మొదలగు స్థలములలో రూపాయినోటు తీసుకొని వెళ్లినవాటిని అచ్చటనుంచి రావలసియున్నదిగాని చిల్లరతో వచ్చుటకు వీలులేకున్నది. రెండు పెద్ద హోటళ్లలో చిల్లరకు బదులు తపాలబిళ్లలు విరివిగా యిచ్చుచున్నారు. యీ తపాలబిళ్లలు తీసుకొని తపాలాఫీసుకు వెళ్లినవారు డబ్బులకు బదులు దీనిని తీసుకొనుటకు వీలులేదని చెప్పుచున్నారు. అనేక పర్యాయములు పోస్టాఫీసులోను చిల్లర లేనప్పుడు వారుమాత్రం బిళ్లలు యిచ్చుచున్నప్పటికిన్ని, ప్రజలనుండి వారుమాత్రం బిళ్లలు తీసుకొని దానికి బదులు డబ్బుగాని ఇతర రకం బిళ్లలుగాని యిచ్చుటలేదు. బిళ్లలు కూడ డబ్బుకుబదులు వాడుట చట్టవిరుద్ధమని కొందరు చెప్పుచున్నను యీపట్టణములో ఆచరణలోనున్న పద్ధతినిమాత్రం అధికారులు మన్నించుటకు యింతవరకు పూనుకొనుటలేదు. ఇంతకుపూర్వం ఒకసారి "చిల్లరలేదు" అని వేసియుండిన బోర్డులను తీసివేసిరిగాని తపాలబిళ్లలను వాడకూడదని మాత్రం తెలుపలేదు. అట్లు ఆచరణలోనున్నదానిపై యేలాటి సర్క్యులరు తీసుకొనుటకు యింతవరకు పూనుకొననూ లేదు.

జీతాల బకాయి

ఆహార వస్తువులయొక్క ధరలు విశేషముగా పెరిగి ప్రజలు నానాకష్టములు పడుచున్న సమయములో కర్నూలు మునిసిపాలిటీవారు తమ ఆధీనములోనున్న స్కూలు మాస్టర్లకు మరి ఇతర డిపార్టుమెంటులో నున్న ఉద్యోగులకు జీతములు సరిగా యిచ్చుటలేదు. నవంబరునెల నుండి ఉపాధ్యాయులకు జీతములు పట్టలేదని గోల పెట్టుచున్నారు.

చిల్లర దాచినందులకు కేసు

కర్నూలు తాలూకాకు చెందిన గూడూరు గ్రామములో చిల్లర నాణెములు కొందరు దాచియుంచినారని పోలీసుకు వార్తరాగా మొన్నటిదినం గూడూరు సబ్ ఇన్‌స్పెక్టరు కొద్దిమంది పోలీసులతోపోయి ఆ గ్రామములో కొన్నిదుకాణములను సోదాచేయగా చిల్లర నాణెములేగాక రాణీరూపాయలుకూడ పోలీసులకు దొరికెను. వీరిపై దేశరక్షణ నిబంధనలు 90 (2) క్రింద చార్జి చేయబడినట్లు తెలియుచున్నది.

భీమవరంలో కేసు

భీమవరము, జనవరి 28:—

ఈరోజున యస్. ఆర్. ప్రసాద్, కంపెనీవారి గుమాస్తా అయిన శ్రీ షేక్ ఫకీర్ మహ్మద్, కిర్సనాయిల్, చిల్లర అమ్ముకూడుండగా, ఇనచట సబ్ ఇన్‌స్పెక్టరుగారైన శ్రీ బి. వీరాస్వామి నాయుడుగారు వారికి రాబడిన సమాచారముపైని, అచ్చటకు వెళ్లి, శ్రీ శేరు కిర్సనాయిలను, శేరు క్రింద అమ్ముచుండగా పట్టుకొని అరెస్టు చేసినారు. అందుకు డిఫెన్సుచట్టం 81-(4) రూలుక్రింద కేసు రిజిస్టరుచేసినారు. మరిన్ని ముద్దాయి 34-8-0 చిల్లర దగ్గరఉంచుకొని కిర్సనాయిల్ కొనువారికి చిల్లరఇచ్చుటకు నిరాకరించినందున, కొట్టును సోదాచేసి చిల్లరఅంతా స్వాధీనపర్చుకొని అందుకు డిఫెన్సుచట్టం 90 (డి) రూలుక్రింద మరియొక కేసును రిజిస్టరుచేసినారు. ఈయనను తరువాత జామీనుమీద బడిచిపెట్టినట్లు తెలిసినది.

పాలకొండలో చిల్లరనాణెములకు అరెస్టు

పాలకొండ, జనవరి 23:—

బొబ్బిలి, వాస్తవ్యులు ఒక వర్తకునివద్ద సుమారు రూ 486 లు విలువగల నాణెములు దొరికినందున, పోలీసువారు స్వాధీన పరచుకొని ఆ వర్తకుని శ్రీ పార్వతీపురము సబ్ కలక్టరు వారివద్ద హాజరుపెట్టుటకు మొన్నటి దినము పాలకొండకు తీసికొనివచ్చిరి.

నెల్లూరులో వేదము వేంకటరాయశాస్త్రి వర్ధంతి

నెల్లూరు, జనవరి 25:—

నెల్లూరు వర్ధమాన సమాజము యాజమాన్యమున పైయుత్సవము 1943 సం॥ జనవరి 29, 30 తేదీలలో పురమందిరమున జరుపబడును. తే 30 దిన మదరాసు హైకోర్టు న్యాయమూర్తి గౌ॥ బి. సోమయ్యగారు బి. యో., బి. యల్., అధ్యక్షత వహింతురు. గుంటూరు న్యాయవాదులు శ్రీ గాయపోలు లింగన సోమయాజులుగారు బి. యో., బి. ఎల్., ఉపన్యసింతురు.

(ఒ. వి.)

నిడుబ్రోలు రైల్వేస్టేషను కేసు

ముద్దాయిల విడుదల

తెనాలిలో అరెస్టులు

(మా విలేఖరులవద్దనుండి)

నిడుబ్రోలు, జనవరి 25:—

గత ఆగస్టులో నిడుబ్రోలు రైల్వేస్టేషను తగులపెట్టబడిన సందర్భమున దేశరక్షణ చట్టము రైల్వేఆక్టు ననుసరించి పొన్నూరు పోలీసువారిచే అరెస్టుచేయబడిన పాకాల సుబ్బారావుగారి కేసు ఒంగోలు జాయింటు మాజిస్ట్రేటు శ్రీ కె. కె. దాసు ఐ. సి. ఎస్ విచారించి నేరము రుజువుకాలేదని కేసు కొట్టివేయుచూ ముద్దాయిని విడుదలచేసిరి

తెనాలిలో అరెస్టులు

తెనాలి, జనవరి 25:—

తెనాలితాలూకా యడ్లపల్లి వాస్తవ్యులు శ్రీ అలపర్తి వెంకటరత్నంగారిని తెనాలి సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఎస్. రామచంద్రరావుగారు ఇండియారక్షణచట్టం 129 సెక్షనుప్రకారం అరెస్టుగావించి తెనాలి సబ్‌జైలునందుంచిరి.

తెనాలిలో నేటిరోజున శ్రీ ఆవుల వెంకటరమణయ్య (హిందీ విశారద) శ్రీ నీలం రాఘవయ్యనాయుడు (మునిసిపల్ కౌన్సిలరు) శ్రీ దేవభక్తుని బసవలింగయ్య (చేబ్రోలు) శ్రీమతి సూర్యదేవర రాజ్యలక్ష్మమ్మ (చేబ్రోలు), శ్రీ ధూళిపాళ్ల కోటయ్యచౌదరి (అనంతవరం) గార్లను తెనాలి పోలీసువారు అరెస్టుగావించి తెనాలి సబ్‌జైలులో రిమాండునందుంచిరి.

తెనాలి తాలూకాలో ఇల్లు సోదా

తెనాలి తాలూకా యడ్లపల్లి వాస్తవ్యులు శ్రీ అలపర్తి వెంకటరత్నంగారి యింటిని మొన్నటిరోజున గుంటూరు పోలీసువారు సోదా గావించిరి. నిషేధగ్రంథము లేమియు దొరకలేదు.

శ్రీ సర్దార్ నాగండ్ల కృష్ణయ్యగారి అస్వస్థత

తెనాలి పోలీసువారిచే అరెస్టు జేయబడిన శ్రీ సర్దార్ నాగండ్ల కృష్ణయ్య గాంధిగారు న్యుమోనియా జ్వరముచే బాధనొందుచున్నారు. వారిని నిన్నటిరోజున తెనాలి జనరల్ హాస్పిటలులో చేర్చిరి. ఈ రోజు గుంటూరునకు తీసికొనివెళ్లిరి.

భీమవరంకేసు లివాయిదా

భీమవరం, జనవరి 24:—

భీమవరం అల్లరుల సందర్భమున కలెక్టరు ఆఫీసు అల్లరులకేసును తిరిగి ఫిబ్రవరి 5వ తేదీ వాయిదా వేసినారు. ఈకేసులో శ్రీ భూపతిరాజు సుబ్బరాజు మరి 27 మంది ముద్దాయి లేయున్నారు.

ఆకివీడు అల్లరులలోని జాణా కేసులో బర్మాకేశవరావు మరి ఎనిమిదిమంది ముద్దాయిలపైన పెట్టబడిన కేసులో ఆరుగురు డిఫెన్సుతరఫు సాక్షులు విచారణకాబడి. మరి ఇద్దరు డిఫెన్సు, సాక్షుల విచారణకు ఫిబ్రవరి 5వ తేదీకి స్పెషల్ మేజస్ట్రేటు ఐ. వి. శేషగిరిరావు నాయుడుగారు వాయిదా వేసినారు.

బెజవాడలో అరెస్టులు

బెజవాడ, జనవరి 25:—

ఇండియా డిఫెన్సు రూల్సుక్రింద శీతంరాజు సుబ్బారావుగారిని డార్ల సూర్యనారాయణరాజుగారిని అరస్టుచేసి సబ్‌జైలునందు వుంచిరని తెలియుచున్నది.

ఆంధ్ర ప్రోగ్రసివ్ రైటర్సు మహాసభ వాయిదా

తెనాలి, జనవరి 25:—

తెనాలిలో ఈ నెలాఖరులో జరుగనున్న ఆంధ్ర ప్రోగ్రసివ్ రైటర్సు మహాసభ కొన్ని జిల్లాలలోని రచయితలకోరికమీద వాయిదా వేయుచు తిరిగి ఫిబ్రవరి 13, 14. తేదీలలో జరుపుటకు ఆహ్వానసంఘంవారు నిశ్చయించిరి. ఈ అవకాశమును రచయితలు వుపయోగించుకొని తమ రచనలను ఫిబ్రవరి 7 వ తేదీలోగా ఆహ్వాన సంఘాధ్యక్షులు శ్రీ వేదాంతం లక్ష్మీనారాయణ బి. ఎ. ఎల్. ఎల్. బి. గారి పేరగాని, కన్వీనరు శ్రీ చదలవాడ పిచ్చయ్యగారికిగాని చేర్చవలెనని ఆహ్వాన సంఘంవారు కోరుచున్నారు. (స్వ. వి.)

కృ॥ జి॥ ఆంధ్రసభలో సన్మానాలు

బెజవాడ, జనవరి 25:—

పశ్చిమ కృష్ణా జిల్లా ఆంధ్రమహాసభ కాన్ఫరెన్సు జరుపుటకు ఏర్పాట్లు అన్నియు చురుకుగా జరుగుచున్నవి 31 1-43 తేది సభ జరుగును. ఆ తేదీన శ్రీమతి దుర్గాబాయి గారి సన్మానమున్నూ దేశాభిమాని పత్రికాధిపతికి సన్మానమున్నూ జరుగును.

(స్వ వి.)

తెనాలిలో అరెస్టులు

(1-వ పేజి తరువాయి)

కమ్యూనిస్టు సభల నిషేధము

తెనాలి పట్టణ కమ్యూనిస్టుపార్టీవారిచే 21-1-43 నుండి ప్రతినిత్యము 26-1-43 వరకు జరుపనిశ్చయించిన లెనిన్ దినోత్సవము జాతీయైక్యత రాజకీయ ఖైదీల విడుదల ఆహారపదార్థముల సమస్య, జాతీయ ప్రభుత్వస్థాపన హిందూ ముస్లిమ్ సమస్యలపై జరుపబడు బహిరంగసభలు గూడ జరుపరాదని తెనాలి పోలీసువారు నిషేధించిరి.

విద్యార్థుల అరెస్టులు

నేడు తెనాలిలో స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో బజారులోని కొట్లు కొంతభాగము మూసివేయబడెను. తెనాలి తాలూకా హైస్కూలులోని విద్యార్థులు చాలామంది స్కూలుకుపోవుట మానివేసిరి. ఉదయము 9 గంటలకు హైస్కూలు విద్యార్థులు 1 యం నారాయణరావు (5 వ ఫారం) 2 టి. జనుపాలు (4 వ ఫారం) పిల్లల మర్రి నాగేశ్వరరావు (2 వ ఫారం) అనువారు కాంగ్రెసు త్రివర్ణ జాతీయపతాకములు ధరించి బజారులవెంట తిరుగుచుండగా గుంటూరు సి ఐ డి. స్పెషల్ బ్రాంచి పోలీసువారు వైనారిని అరెస్టు గావించి తెనాలి పోలీసుస్టేషనులో నుంచిరి.

రేపల్లెలో కమ్యూనిస్టుల అరెస్టులు

రేపల్లె, జనవరి 26:—

ఈరోజు పేకవజామున కమ్యూనిస్టులు ప్రభాతభేరీలు చేయుచు తాలూకాఫీసువద్ద పురాగా శ్రీ వెనిగళ్ల రామకృష్ణయ్య, కుడితిపూడి సత్యనారాయణ, యం. వి. సుబ్బారావు, బడుగు పేత్రు, జొన్నకూటి ఏసురత్నం, మండవ అంజయ్య, వెంపటి నీలయ్య, కె. శ్రీమన్నారాయణగార్లను పోలీసువారు అరెస్టుచేసినారు. నిన్న ఇచ్చటికి ఒక బస్సు రిజర్వు వచ్చినది.

గుంటూరులో అరెస్టులు

గుంటూరు, జనవరి 26:—

స్వతంత్ర దినోత్సవము గతేవారమునుండి గుంటూరు కమ్యూనిస్టుపార్టీవారిచే జరుపబడుచున్నది. ఈ దినము నగరములో ముఖ్యమైన స్థలములలో కాంగ్రెసు జండా లెగురవేయబడినవి.

నిన్న సాయంకాలము శ్రీయుతే మాడభూషి శేషాచార్లు, యింకా 4 గురు ఇండియారక్షణచట్టముక్రింద అరెస్టుచేయబడిరి.

బెజవాడలో అరెస్టు

బెజవాడ, జనవరి 26:—

ఈ రోజు స్వతంత్రదిన సందర్భమున బెజవాడ పట్టణమంతా సంపూర్ణహరతాళము జరుపబడెను. కొత్తపేట చౌకునందు పతాకోత్సవము జరిపిన సందర్భమున సూర్యనారాయణగారిని (నూరు) గవర్నరుపేట విద్యార్థి చౌకునందు పతాకోత్సవము సందర్భమున ఆర్. వి. రంగారావు చలసాని కృష్ణదాసుగారలను అరెస్టుచేసి వదిలి వేసిరని తెలియుచున్నది.

వెంకటగిరిలో 8 మంది అరెస్టు

వెంకటగిరి, జనవరి 27:—

నిన్న సాయంకాలము 4 గంటలకు వెంకటగిరిపట్టణములో జండాచౌకులో కొంతమంది కాంగ్రెసు వలంటీరులు కాంగ్రెసు జండాను లేవనెత్తిరి. అప్పుడు పోలీసుయిన్‌స్పెక్టరు వారివిషయములో చాలదుడుకుగా ప్రవర్తించెను. కాంగ్రెసువలంటీరులైన పి. సుబ్బరామయ్య, శంకరదాసు, నారాయణస్వామి, వెంకటసుబ్బయ్య, పొన్నప్ప, మంగయ్య, శ్రీరాములుశ్రేష్ఠి, వెంకటరమణ రెడ్డి గార్లను 8 మందిని యిన్‌స్పెక్టరు అరెస్టు చేసెను.

శ్రీమతి రాజేశ్వరమ్మగారి అరెస్టు

కాంగ్రెసు ప్రమాణమును చదువుటకు ఉపన్యసించుటకును శ్రీమతి రాజేశ్వరమ్మగారు జండాచౌకుకు వచ్చిరి. ఆమె ప్రమాణపత్రములను ప్రజలకు పంచిపెట్టుచుండగా యిన్‌స్పెక్టరు ఆమెనుకూడా అరెస్టుచేసెను.

బళ్లారిలో అరెస్టులు

బళ్లారి, జనవరి 24:—

ఆర్. హనుమంతరావుగారు నేడు వేకవజామున బళ్లారిలో సాంబమూర్తి మైదానములో కాంగ్రెసు జండాను లేవనెత్తిరి అపుడు కే. చిదానందశాస్త్రిగారుకూడ దీనిలో పాల్గొనిరి. అదివరకే అక్కడ కనిపెట్టుకొని వున్న పోలీసువారు వారి నిద్దరిని అరెస్టు చేసిరి. వేకువజామున 4½ గంటలకు వీరిద్దరును వేర జండాకొయ్యను వేర కాంగ్రెసు జండాను పట్టుకొని మైదానములోనికివచ్చిరి వీ రక్కడ జండాకొయ్యను పాతి దానిమీద జండాను లేవనెత్తిరి. వెంటనే పోలీసువారు వీరిని అరెస్టుచేసిరి.

నేడు పగలు 10 గంటలకు హనుమంతరావుగారి తల్లిగారు బళ్లారిలో తెనుగూరు రోడులో కాంగ్రెసు కరపత్రములను పంచిపెట్టిరి. అక్కడ పోలీసువారు ఆమెకూడా అరెస్టుచేసిరి. ఆమెకు వయసు 50 యేండ్లు దాటినది.

మీ వెంట్రుకలను కాపాడుకుడు మార్గము

మీ వెంట్రుకలను కాపాడుకొనటం మీ చేతుల్లోనే వుంది... చాలా సులభం. కేశములు పెరగటానికి చాలా తోడ్పడుతుంది వాటి అందాన్ని కాపాడుతుంది—ఒక సీసా

కామినియా నూనె (రిజిస్టర్డు)

ఆపని చేస్తుంది... మరపురానిది... దాని అద్వితీయమైన సువాసన—పేరుకు తగినట్లు పని చేస్తుంది.

1 సీసా రు. 1. 3 సీసాలు రు. 2/13.

వి. పి. ఖర్చులు వేరు.

రు. 0-0-9 స్టాంపులు పంపిన శాంపిలు పంపబడును.

అన్ని చోట్ల దొరకును.

హోల్ సేలంట్లు:

ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,

బొంబాయి, 2.

అమ్మకానికి సిద్ధముగ నున్నవి

శ్రీ నాగేశ్వరరావు పంతులుగారి

త్రివర్ణచిత్రముగల

1943 సం॥ క్యాలండరు

నెల కొక కాగితము చొప్పున గలిగి, పండుగలు, శెలవుదినములు వగైరాలు సూచింపబడినవి. నెల 1-కి పోస్టేజితోసహా. రు 0-4-0. 100-కి రు 16-0-0.

ఆంధ్రపత్రిక ఆఫీసు,

పోస్టుబాక్సు నెం. 212, మద్రాసు.

అల్పవిద్యనేర్చి ధనార్జన చేయండి.





దేశసంపద పెంపొందించి ప్రజల జీవన ప్రమాణం అభివృద్ధి పరచినట్టయితే దేశకల్యాణం సాధ్యమవుతుంది. భారతయువకులు పూనుకుంటే వారికుటుంబాలకే గాక భారతదేశానికికూడా శుభం చేకూరుతుంది.

ఇండియా ప్రభుత్వం (లేబరుశాఖ) వారి టెక్నికల్ ట్రెయినింగ్ స్కీములో చేరితే మీకిది సులభ సాధ్యమవుతుంది.

ఈప్రక్క జాబితాలోని పనులలో ఏదో ఒకటి నేర్చుకొని, తగిన జీతం సంపాదిస్తూ, సుఖతరమైన జీవనం ఏర్పరచుకొని, ఆర్థికంగానూ పారిశ్రామికంగానూ మన దేశం ఏ ఇతర దేశానికీ తీసిపోకుండా చూడండి. పారిశ్రామికంగా పైకి రావటానికి అవసరమైన సాధన సంపత్తి మనదేశంలో కావలసినంత వున్నది. శిల్ప ప్రవీణులే లేకుండా ఉన్నారు. ఈలోపంతీర్చే అవకాశం మీచేతిలో వున్నది.

శిల్ప విద్య అభ్యసించి టెక్నీషియను కావటానికి సామాన్యంగా చాలా ధనమూ కాలమూ వ్యయపరచాలి. కాని ఇండియా ప్రభుత్వం (లేబరుశాఖ) వారి టెక్నికల్ ట్రెయినింగ్ స్కీములోకానీ ఖర్చుకాకుండా, ప్రభుత్వ ఖర్చుతో, అతి శీఘ్ర కాలంలోమీకు విద్య లభిస్తున్నది. పైపెచ్చు, మీరు శిక్షణ పొందినంతకాలమూ మీకు విద్యార్థి వేతనం (స్టయిపెండు) కూడాముట్టుతుంది.

అతిసమర్థులూ, అనుభవజ్ఞులూ అయిన దేశీయ, పాశ్చాత్య నిపుణులు మీకు శిక్షణ ఇస్తారు. మామూలుగా అనేక సంవత్సరాలు పట్టే శిక్షణ కొద్దినెలలలో పూర్తి అవుతుంది.

ఈకొద్ది నెలల శిక్షణతో మీరు శిల్ప ప్రవీణులవుతారు. 4 మాసాలు మొదలుకొని 12 మాసాలలోపుగా మీరు పరీక్షలో నెగ్గగలుగుతారు. పరీక్షలో నెగ్గగానే మీకు దేశంలో వున్న యుద్ధసంబంధమైన ఫాక్టరీలలోగాని మామూలు పరిశ్రమలకు చెందిన ఫాక్టరీలలోగాని మంచి జీతం మీద నౌకరి లభిస్తుంది.

మీలో మరింతనైపుణ్యమూ, పాటు పడే శక్తి ఉన్నట్టయితే మీకు సైనిక శాఖలలో టెక్నీషియనుగా పనిచేసే అవకాశందొరికి మరింత జీతమూ, పైకివచ్చే సదుపాయాలూరకలుగుతవి. ఒకవేళ దేశాంతరాలకు పంపదగిన అర్హత మీలో ఉంటే ఇంకా ఎక్కువైన జీతమూ, బత్తెమూ, త్వరగా పైకివచ్చే అవకాశాలూ ఏర్పడుతవి.

పనుల జాబితా

డ్రాఫ్ట్స్‌మెన్ పని	బోయిలరు తయారు చేసే పని
ఇన్‌స్ట్రుమెంట్ మెకానిక్ పని	ఎలెక్ట్రో ప్లేటరు పని
రేడియో మెకానిక్ పని	ఎంజిను నడిపే పని
సర్వేయరు పని	గ్రైండరు పని
వైర్లెస్ ఆపరేటరు పని	రంగువేసే పని
ఆర్మేచర్ వైండరు పని	ప్లంబరు పని
బోయిలర్ అటెండెంటు పని	కమ్మరి పని
ఎలెక్ట్రికల్ ఫిటరు పని	వడ్రంగపు పని
ఎలెక్ట్రీషియను పని	లైన్స్‌మను పని
మిల్‌రైట్ పని	పోత పని
పేటరన్ మేకరు పని	రివెటరు పని
పనిముట్లు చేసే పని	రోలర్ డ్రైవరు పని
ఎంజిన్ ఆర్టిఫిసర్ పని	టెక్స్‌టైల్ రీఫిటరు పని
ఫిటర్ పని	తగరము, రాగి పని
మెషీనిస్టు పని	వెల్డరు పని
టర్నరు పని	వైర్మెను పని
	ఇటుక పని
	తాపీ పని
	వల్కనిస్టు పని

ఈ అపూర్వమైన అవకాశాన్ని పోగొట్టుకొనక, వెంటనే దరఖాస్తు చేయండి. ఈ క్రింది చిరునామాకు కార్డు వ్రాసినట్టయితే దరఖాస్తుఫారమూ, ఇతర వివరాలు లభించగలవు.

ప్రొవిన్షియల్ పబ్లిసిటీ ఆఫీసరు, నెం. 77.

టెక్నికల్ ట్రెయినింగ్ స్కీమ్

సుందర్ మహాల్, కెథీడ్రల్ పోస్టు, మదరాసు,

C. P. U. 94 TG.

ఇండియా ప్రభుత్వం (లేబరుశాఖ) టెక్నికల్ ట్రెయినింగ్ స్కీమ్.

రూ. 60,000/-ల విలువగల ఆభరణములు ఇచ్చివేయబడుచున్నవి.

ప్రపంచములో 8 వ చిత్రమును అద్భుత పరిశోధనయందు మా "అమెరికన్ న్యూగోల్డు" న కొట్టి ఉపోత్పాతము అక్కరలేదు అది ఇండియాలో అంతటను పేర్వడెసినది ఎన్నటికి మాయకుండుటకు కెమికల్ బంగారము యిరుక్కుపోవు దానివంటి నాణ్యమైన ఆభరణము ఇచ్చి మీలవారు అది ప్రజలచేతిని, పత్రికలలోను నొక్కగీతముగ పాడ్తల బడసినది మా యీ "అమెరికన్ న్యూగోల్డు"ను ఇంకనూ వ్యాపింపజేయుటకు 6 తులముల అమెరికన్ న్యూగోల్డు, ఒక జత ఫాన్సీగాజులు, ఒకజత చెవిపోగులు, 2 చేతిఉంగరములు గల ఒక పాంపిలు పెట్టును, యీ తగ్గింపు తీసివేయకమునుపే వ్రాసుకొనువారికి పంపుదుము.

ఉచితము:—పొమ్మల క్యాటలాగు ఉచితముగా పంపబడును. 2 (2.58)

NEW GOLD SUPPLY COMPANY.,
(A. Pt M) P B No 232, LAHORE.



శ్రద్ధగా గమనింపుడు!

మీరు కొనే టీలో సువాసన (కొబ్బరి) తలనూనె, పొంబూ కత్తిరిని పరకని సరూపించుటకు ప్రతి సీసా మూతిమీద అనగా బిరడాక్రింద సీలువేయుచున్నాము కొనేటప్పుడు సీలు భద్రముగా వున్నదని నిశ్చయించుకొని మరీ కొనండి.

బిరడాక్రిందయున్న ఈ సీలు నారింజ, బంగారవర్ణములు కలిగి "A Tata Product" అనే పదములతో కూడియుండును. ఇమిటేషన్ మాని మోసపోకుండుటకు ఇది మీకు గట్టి కవచము.

A TATA PRODUCT

టాటా ఆయిల్ మిల్సు కంపెనీ లిమిటెడ్, తాతాపురం — బొంబాయి.

వసంతకుసుమాకరం.

మధుమేహము (DIABETES), అతిమూత్రము, రాచకురుపులు, శుక్లనష్టము మొదలగు వ్యాధులకు ప్రసిద్ధికెక్కిన రాజౌషధము.

తులం రూ. 20

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

చింతలూరు, ఆలమూరు పోస్టు, తూర్పు గోదావరి.

శాస్త్రీయమైన ఆయుర్వేద ఔషధములు లభించును.

కేటలాగు ఉచితము.

ఎలక్ట్రిక్ మోటార్లు, స్టార్టర్లు, స్విచ్చులు, వైండింగ్ వైర్లు, ఇన్సులేటింగు సామాన్లు, కేబిల్సు, వెల్డింగు ఎలక్ట్రోడ్సు వాటిపరికరాలు వగైరా.

మెషినరీ, యినుపసామాను, వ్యవసాయము, పారిశ్రామిక పనిముట్లు, గ్రైండింగ్ వీల్సు, ఆకురాళ్లు, బ్లేడులు, లోహం కరిగించు మూసలు వగైరా.

కార్బొరండమ్ కమ్మరి, సీక్రంళ్లు, తదితర కార్బొరండం స్పెషలిస్టులు, డెమిగ్ వ్యవసాయపు పంపులు, యిళ్ళపనుల కుపయోగపడు నీటిసిస్టంలు, డెల్కో చిన్న మోటార్లు, నీటిసిస్టంలు.

వివరములకు:

ఈసన్ ఇంజనీరింగ్ కంపెనీ,

ఎలక్ట్రికల్, మెకానికల్ ఇంజనీర్లు అండ్ కంట్రాక్టర్లు.

13, బ్రాడ్వే, మద్రాసు.

ఫోన్: 8040. పోస్టు బాక్సు నెం. 95. Telegrams: "EASUN."

బ్రాంచి: వెస్టు టవర్ వీధి, మధుర.

అహమదాబాదులో పోలీసు కాల్పులు

(1-వ పేజి తరువాయి)

సువారు అరెస్టుచేసిరి. స్వాతంత్ర్య దినసందర్భమున కాంగ్రెసు పతాకముల నెత్తుట, ఊరేగింపులు మొదలయినవి జరిగినవి.

నేడు వుదయమున నగర సంకీర్తనపార్టీలు చాలా బయలుదేరెను. చాలచోట్ల పతాక వందనములు జరిగెను. అన్నిచోట్లను పోలీసువారు కొంతమందిని అరెస్టుచేసిరి.

మార్కెటుల మూత

ప్రతి దూది ధాన్యముల మార్కెట్లును, పాఠశాలలును, మ్యునిసిపాలిటీవారి కార్యాలయములను మూసివేయబడెను. చాలమంది విద్యార్థులు కళాశాలలను పాఠశాలలను బహిష్కరించిరి.

సభాగయానుచందనీగారిని నిన్నసాయంకాలము పోలీసువారు డి. ర. చట్టముకింద అరెస్టుచేసిరి. ఇతడు విద్యార్థులనాయకుడు.

కోటరీలో పోలీసువారు చాల యిళ్లను సోదాచేసిరి. ఇద్దరిని అరెస్టుచేసిరి. వారివద్దనున్న కాంగ్రెసు బులిటినులను తీసుకొనిరి.

బహిరంగసభ

సాయంకాలమున కరాచిలో బహిరంగ సభ జరిగినది. ఆ సభలో ఒక వలంటీరు కాంగ్రెసు ప్రమాణమును చదివెను. తరువాత వూరేగింపు జరిగినది. పోలీసువారు వచ్చి 25 మందిని అరెస్టుచేసిరి. తక్కిన వారి నితరిమివేసిరి.

కోర్టులో కాంగ్రెసు వాలంటీరులు

నేడు సిటీమేజస్ట్రీటుకోర్టులో విచారణ చేస్తూవుండగా అయిదుగురు కాంగ్రెసు వలంటీరులు వక కాంగ్రెసు జండాను పట్టుకొని వచ్చిరి. వారా జండాను వకగోడకు ఆనించి కేకలువేసిరి వీరిని అయిదుగురిని అక్కడనే అరెస్టుచేసి వెంటనే సమ్మరీ విచారణకూడ జరిగెను. మేజస్ట్రీటు చెరి 75 రూపాయిలు జుర్మానా వేసెను. చెల్లించనిచో చెరినాలుగునెలలు జైలులోనుండవలెనని ఉత్తరువుచేసెను.

బొంబాయిలో 106 మంది అరెస్టు

బొంబాయి, జనవరి 26:—

నేడు బొంబాయిలో స్వాతంత్ర్యదినము నిమిత్తము మార్కెట్లు, కాలేజీలు, పాఠశాలలు, బట్టలమిల్లులు మొదలైన వన్నియును మూసివేయబడెను. నిన్నరాత్రి 13 మందిని నేడు వుదయమున 17 మందిని నేడు సాయంకాలము 76 మందిని మొత్తము 106 మందిని పోలీసువారు అరెస్టుచేసిరి.

పోలీసులకు దెబ్బలు

నిన్నరాత్రి 12 గంటల తరువాత కామాటిపురములో ఒకచోట అయిదుగురు కనిస్టేబులు కావలియుండిరి. అప్పుడు వేరువేరు సందులలోనుండి ప్రజలనుంపులు రాసాగెను. వారు పోలీసువారిని కర్రలతోను రాళ్లతోను కొట్టిరి. పోలీసువారు ఒక డిస్పెన్సరీలో తలదాచుకొనిరి గుంపువారు తలుపులను పగులగొట్టుచుండిరి. అంతలో చాలమంది పోలీసుల చటికి వచ్చిరి. వారు గుంపువారిలో 13 మందిని అరెస్టుచేసిరి. తక్కిన వారిని తరిమివేసిరి.

ఊరేగింపు అరెస్టులు

నేడుదయమున వూరేగింపు జరిగినది. కొందరు గోడలకు నిషిద్ధములైన పోస్టరుల నతికించిరి. పోలీసువారు 5 గురు స్త్రీలను 12 మంది పురుషులను అరెస్టుచేసిరి.

లాఠీఛార్జీ

నేడు సాయంకాలము డాపట్టిలోను మరి పెక్కుస్థలములలోను సభలు జరిగినవి. చౌపాట్టీసభలో పోలీసువారు12 మందిస్త్రీలను 22మంది పురుషులను అరెస్టుచేసిరి. లాఠీఛార్జీచేసి ప్రజలను తరిమివేసిరి. ప్రజలు పోలీసువారిమీదను వస్తూపోతూవున్న బస్సులమీదను రాళ్లను విసరసాగిరి. ఈరీతిగా ఒకగంటసేపు జరిగినది తరువాత పోలీసువారు ప్రజలనందరిని తరిమివేసిరి.

రాళ్లను విసరినందుకు 22 మందిని అరెస్టుచేసిరి.

నేడు సాయింకాలమున ఇతరస్థలములలో జరిగిన సభలలో మరి20మందిని అరెస్టుచేసిరి. చాలాచోట్ల వూరేగింపులుకూడా జరిగాయి. పోలీసువారు వాటిని చెదరగొట్టిరి.

కొల్లాపూరులో హరటాలు

కొల్లాపూరు, జనవరి 26:—

స్వాతంత్ర్య దినము నిమిత్తము నేడు కొల్లాపూరులో హరటాలు జరిగినది. వర్తకులు తమ దుకాణములను తెరువలేదు. విద్యార్థులు కళాశాలలకును పాఠశాలలకును వెళ్లలేదు.

సూరతులో స్వాతంత్ర్యదినము అరెస్టులు

సూరతు, జనవరి 26:—

నేడు వుదయమున సూరతులో బరాను పూరు బహుగలులో వక స్త్రీ జరు కాంగ్రెసు జండాను లేవనెత్తెను. ఆతనిని పోలీసువారు అరెస్టుచేసిరి.

నేడు సాయంకాలము ఊరేగింపులను జరిపినందుకు నగరములో ఒకపురుషుని అయిదుగురుస్త్రీలను కల్లా మైదానములో ఒకరిని పోలీసువారు అరెస్టుచేసిరి. నగరములో రెండు వూరేగింపులు జరిగినవి.

ఢక్కాలో హరటాలు

ఢక్కా, జనవరి 26:—

నేడు ఢక్కాలో ముస్లిములు తప్ప తక్కిన దుకాణదారులందరును తమ దుకాణములను మూసివేసిరి.

నేడు పోలీసువారు ఢక్కాలో 35 యిళ్లను సోదాచేసిరి. 12మంది యువకులను అరెస్టుచేసిరి.

పూనాలో హరటాలు

పూనా, జనవరి 26:—

స్వాతంత్ర్యదినము నిమిత్తము పూనా నగరములో నేడు హరటాలు జరిగినది. చాలమంది వర్తకులు దుకాణములను తెరువలేదు. ఉదయమున చాలచోట్ల పతాక వందనమును నగరసంకీర్తనమును జరిగినవి.

కొన్ని వీధులలో కొన్ని టపాపెట్టెలకు కొందరు నిప్పుపెట్టిరి.

కాన్పూరులో వూరేగింపు అరెస్టులు

కాన్పూరు, జనవరి 26:—

నేడు కాన్పూరులో స్వాతంత్ర్యదినము వూరేగింపుజరిగినది. పోలీసువారు ఎనిమిది మందిని అరెస్టుచేసిరి. వారు కాంగ్రెసు జండాలను పట్టుకొని ఊరేగింపులో ముందు నడుచుచుండిరి.

అలహాబాదులో 75 మంది అరెస్టు

అలహాబాదు, జనవరి 26:—

నేడు అలహాబాదులో స్వాతంత్ర్యదినము జరిగినది. నిన్నరాత్రియు నేడుపగలును రాత్రియును పోలీసువారు మొత్తము 75 మందిని అరెస్టుచేసిరి.

నేడు ఒకడు ఒకటపాపెట్టెకు నిప్పుపెట్టుచుండగా వానిని పోలీసువారు అరెస్టుచేసిరి.

ఢిల్లీలో పోలీసుకాపలా

ఢిల్లీ, జనవరి 26:—

నేడు ఢిల్లీలో ప్రజలస్వాతంత్ర్య దినమున వూరేగింపులను సభలను జరుపకుండ చేయుటకు అధికారులు పోలీసువారిని సైనికులను అన్నివీధులలోను కావలియుంచిరి.

చాలామంది వర్తకులు తమ దుకాణములను నేడు తెరువలేదు.

ఒక బట్టలమిల్లులో ఒకబాంబు ప్రేలినది.

ఢిల్లీలో ఒక కళాశాల కట్టడములో ఒక భాగములో ఎవరో నిప్పుపెట్టిరి. ఫైరు బ్రిగేడువారు తక్షణమే మంటలనార్పివేసిరి.

నాగపూరులో స్వాతంత్ర్యదినము

నాగపూరు, జనవరి 26:—

నేడు నాగపూరులో 144 సెక్షను అమలులో పెట్టబడెను. చాలాచోట్ల పోలీసువారు కావలియుండిరి. కాంగ్రెసు జండాను పట్టుకొని వెళుచుండగా వకనిని గోడలకు కాంగ్రెసు పోస్టరుల నతికిస్తుండగా మరివకనిని పోలీసువారు అరెస్టుచేసిరి.

కలకత్తాలో పోలీసు జోక్యంలేదు

కలకత్తా, జనవరి 26:—

స్వాతంత్ర్యదినము నిమిత్తము నేడు కలకత్తాలో ప్రజలు చాల యిళ్లమీదను పార్కులలోను జాతీయ పతాకములను లేవనెత్తిరి. సెంటు జేమ్సు, వెల్లింగ్టను హరకుమారీటాగోరు, చవుపుకులలోను యితర చవుకులలోను కాంగ్రెస్ జండాలు యెగురుచుండెను. పోలీసువారు యెట్టి నిరోధమును కలుగజేయలేదు.

అమృత బజారు పత్రిక హిందూస్తాను స్టాండర్డు మొదలైన అనేక జాతీయ పత్రికల కార్యాలయములమీద గూడా కాంగ్రెసు జండాలు యెగురుచుండెను.

పాట్నాలోకూడా పోలీసువారి తాటస్థ్యం

పాట్నా, జనవరి 26:—

బీహారులో పాట్నాలో నేడు ఉదయమున స్వాతంత్ర్యదినము నిమిత్తము వూరేగింపులు చాల వీధులలో జరిగెను. పోలీసువారెట్టి ఆటంకములను కలుగజేయలేదు.

లా కాలేజీకి చెలుపల రోడ్డుమీద లాకాలేజీ విద్యార్థులు కాంగ్రెసు జండాను లేవనెత్తిరి. తరువాత పోలీసువారు దానిని తీసివేసిరి. కొన్ని యిళ్లమీదకూడా చిన్న చిన్న కాంగ్రెసుజండాలు యెగురుచుండెను. చాలచోట్ల గోడలకు క్విటుయిండియా మొదలైన కాంగ్రెసు పోస్టరులు అతకించబడెను.

తుంటరులను కొందరిని పోలీసువారు నేడు వేరువజామున అరెస్టుచేసిరి. అల్లరు లేవియును జరుగలేదు. సైనిక పోలీసుదళములను అధికారులు సిద్ధముగా నుంచిరి.

మదురలో

మధుర, జనవరి 26:—

మదురసు ప్రెసిడెన్సీలో తమిళనాడులో మధురపట్టణములో నేడు స్వాతంత్ర్యదినము శాంతముగా జరిగినది.

పూనాలో అక్రమ ముద్రాలయం

పోలీసువారికి దుర్బోధచేసినందుకు శిక్ష

(అసోసియేటెడ్ ప్రెస్)

పూనా, జనవరి 26:—

నిన్నరాత్రి పోలీసువారు పూనాలో రెండుయిళ్లను సోదాచేసిరి. వకయింటిలో దాచియుంచబడిన వక అచ్చుయంత్రమునకన బడెను. దానిని పోలీసువారు వశపరుచుకొనిరి. దానిమీద రహస్యముగా కాంగ్రెసు కరపత్రములను మొదలైనవాటిని అచ్చువేస్తున్నారని పోలీసువారు తెలిసికొనిరి. రెండవయింటిలో వక హైక్లోట్టయిబు యంత్రమును మూడు దుప్లికేటరులను దొరికెను. అచ్చువేయుటకు కావలసిన పరికరములు కూడ విస్తారముగా దొరికెను. కాంగ్రెసు బులిటినులు 10,000 ప్రతులును కొన్ని దస్తాలస్టేన్సిలు కాగితముల పాళులును కొన్ని రీముల తెల్ల కాగితములును కూడా దొరికెను. పోలీసువారు అయిదుగురిని అరెస్టుచేసిరి.

కనిస్టేబులకు దుర్బోధచేసినందుకుశిక్ష

జెస్సోరు, జనవరి 26:—

జెస్సోరులోధర్మదాసు సాహూఉరఫు ధర్మలను పేరుగల వర్తకుడు యితరస్థలముల నుండి జెస్సోరుపు వచ్చిన కొంత మంది పోలీసు కనిస్టేబులకు దుర్బోధచేసి వారికి వుద్రేకమును కలిగించెను. వారు కొత్వాలీ పోలీసుస్టేషను హౌసు ఆఫీసరును గతనెల 23 వ తేదీని కొట్టిరి. అని పోలీసువారు కేసు చేసిరి. మేజస్ట్రేటు ధర్మదాసుకు 22 నెలలు కఠినశిక్ష వేసెను. డి. ర. చట్టము 34 (6) సెక్షనుక్రింద 18 నెలలును ఫీనలుకోడు 332 సెక్షనుక్రింద 4 నెలలును శిక్ష వేయబడెను.

అయిదుతుపాకులు దొరికినవి

నౌగాంగు, జనవరి 26:—

ఆసాములో నౌగాంగుపల్లాలో కొందరు చాలా తుపాకులను దొంగిలించిరి. నిన్ను రాహాప్రాంతములో అయిదు తుపాకులు దొరికినవి. పోలీసువారు వకనిని అరెస్టుచేసిరి.

టపాసంచుల దోపిడి

బెల్గాం, జనవరి 26:—

ఒక టపారన్నరు బెల్గాంజిల్లాలో బాగేవాడేనుంచి కిట్టూరుకు టపాసంచులను తీసుకొని వెళుచుండగా కొందరు ఆతనిని కొట్టి టపాసంచులను తీసుకొని పారిపోయిరి.

పోలీసుస్టేషనుమీద బాంబు

అహమదాబాదు, జనవరి 26:—

ఫెర్నాండజు వంతెనవద్దనున్న పోలీసు స్టేషనుమీద వక బాంబువేయబడెను. అది పేలకముందే పోలీసువారు దానిని చల్లార్చివేసిరి.

భవనాలకు నిప్పు

సుజరాతు కాలేజీవద్దనున్న పోస్టాఫీసు కట్టడమునకును రాయిపూరులోవున్న పోలీసుస్టేషను కట్టడమునకును యెవరో నిప్పుపెట్టిరిగాని ఫైరు బ్రిగేడు వారు వెంటనే మూడుచోట్లను మంటల నార్పివేసిరి.

ఒకదోపిడి

సాంగ్లీ సంస్థానములో దొండపాడు గ్రామములోనికి కొంతమంది దొంగలు సైనికుల దుస్తులను తుపాకులను ధరించివచ్చిరి సేనలోచేరి పారిపోయినవారిని వెతుకుటకు వచ్చితిమని వారు చెప్పిరి. వారు గ్రామ కచేరీలో చొరబడి 1200 రూపాయలను తీసుకొనిరి. వారు చీకటిలో పారిపోయిరి. అని పాపూరునుండి వార్తవచ్చినది.

కానిస్టేబులకు కత్తిపోటు

ఢక్కా, జనవరి 26:—

నేడు వుదయమున ఢక్కాలో బోసు బజారుసందులో వక యింటెలిజెన్సుడిపార్టుమెంటు పోలీసుకనిస్టేబును యెవరో కత్తితో పొడిచిరి. ఆతనిని వెంటనే హాస్పిటలుకు పంపిరి. అక్కడ ఆతనికి తక్షణమే శస్త్రచికిత్సచేయబడెను.

మదరాసులో విద్యార్థుల అరెస్టు, విడుదల

మదరాసు, జనవరి 26:—

నేడు విద్యార్థులు ప్రెసిడెన్సీకాలేజివద్ద సభచేయుటకు ప్రయత్నించుచుండగ యిరువురు విద్యార్థులు అరెస్టుచేయబడి తరువాత విడుదలచేయబడిరి.

లాకాలేజివద్ద ఒక విద్యార్థి అరెస్టుచేయబడి తరువాత విడుదలచేయబడెను.

పరశువాకంలో కాంగ్రానుస్మిశు నగరంలో స్వాతంత్ర్యదినం సందర్భమున ఊరేగింపు సభ జరుపుటకు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి అనుమతికోరగ పోలీసుకమిషనరు నిరాకరించెను.

జార్జిటవునులో వినోదనప్రెసును పోలీసువారు సోదాచేసి, మదరాసు విద్యార్థి సంఘవారు అచ్చువేయించిన కాగితాల అచ్చుహక్కుపత్రం తీసుకపోయిరి.

జువారాను మిత్రమండలి వారాక్రమించిరి

(*)

8 వ సేన పురోగమనము

రోమెలు టునీసియాలోనికి వెళ్లెను

కైరో, జనవరి 26:—

మిత్రమండలి పురోగామిసేనలు అచ్చటచ్చట ముందుకు వెళ్లవలసినయెడ, జువారా నాక్రమించెననియు అధికారరీత్యా ప్రకటింపబడినది.

జువారావద్ద పారిపోవుచున్న శత్రువుపై బ్రిటిషువిమానములు బాంబులు వేయుచున్నవి.

సిసిలీ, టునీసియా మధ్యనున్న సరఫరా మార్గములపై బ్రిటిషు విమానములు, బాంబులు, మరఫిరంగులు ప్రయోగించెను.

రోమెల్ సేనాని కష్టము

లండను, జనవరి 26:—

ముందుకువెళ్లుచున్న 8 వ సేనయొక్క పురోగామి దళములవారినుండి తన సైన్యములను తప్పించుట జనరలు రోమెలుకు కష్టమగుచున్నదని నేటి మధ్యాహ్నము మెరాకో రేడియో చెప్పెను:

రోమెలు టునీసియాలోనికి వెళ్లెను

ఉత్తరఆఫ్రికా యందలి మిత్రమండలి ప్రధాన కార్యస్థానములోనున్న రాయిటరు ప్రత్యేకవిలేఖరి యిట్లు వ్రాయుచున్నాడు:- రోమెలు సరిహద్దుదాటి టునీసియాలోనికి వెళ్లినట్లు వార్త వచ్చినది. కాని ఈ వార్త అధికారరీత్యా ధ్రువపరుపబడలేదు. మధ్య టునీసియారంగములో కాపలాకాయుచున్న అమెరికను, ఫ్రెంచిసేనలు 15 మైళ్లు ముందుకు వెళ్లినమీదట గాని అక్షరాజ్యముల సేనలతో సంఘర్షణ జరుగలేదు.

మార్సెయిల్సులో 250 మందికి పైగా కాల్చివేయబడిరి

జ్యూరిచ్, జనవరి 26:

మార్సెయిల్సులో 250మందికిపైగా తుపాకితో కాల్చివేయబడినట్లు డిజెనేవే పత్రికకు సమాచారం అందెను. అందు 180 పురుషులు 70 స్త్రీలు యుండిరి.

మార్సెయిల్సులో ముట్టడి కట్టడిని అధికారులు ప్రకటించియున్నారని యీ దినం విషీరేడియో తెలిపెను. ఖాళీయగుచున్న యింట్లను తిరిగి ఉత్తరవుచేసేవరకు. ఎవరూ ప్రవేశింపరాదని ఉత్తరవు చేసియున్నారు. ఈ ఉత్తరవును ఎవరైనా ఉల్లంఘించినగాని తుపాకి ప్రేల్చుటకు యత్నించినగాని అట్టివారు ఉరిశిక్షకు పాత్రులగుదు రని రేడియోలో తెలుపబడెను.

కీ॥ శే॥ కాశీనాథుని

నాగేశ్వరరావుగారు

టీకా తాత్పర్య విశేషార్థ వివరణ సారాంశ సహితముగా రచియించిన

శ్రీమద్భగవద్గీత

(తృతీయ ముద్రణము)

కద్దరుబైండు వెల రూ. 2-0-0. ప్యాకింగు పోస్టేజితోసహా రు 2-5-0 పంపిన కాపీని అన్ రిజిస్టర్డు ద్వారా పంపబడును. వి. పి. ద్వారా పంపబడదు.

వలయువారు:

ఆంధ్ర గ్రంథమాల,

పోస్టు బాక్సు నెం. 212, మద్రాస్.

లివరైట్సుకంపెనీ

హెడ్ ఆఫీసు: తణుకు వయా గోదావరి.

జోసోజం ఉశిస్టు

1. జోసో — లుకోరియమం కుమములకు అనూపం రు. 1
2. జోసో-గనోపరల్సు, సెగరోగనివారిణి రు. 1
3. జోసో-లివిజేవర్, పిల్లలకు పర్పిలకు పండ్లు అ. 6

మీకిమిస్టువద్ద దొరకును. లేనిచో మాకు వ్రాయండి.

జోసోకెమికల్సు, కాకినాడ.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగోదావరి జిల్లా.

మలబద్ధంతో బాధపడేవారికి ఇప్పటికి విమోచనం కలిగింది

శ్రేయస్కరమైన సాధనం

పర్గో - లాక్సు

విరేచనకారియైన తియ్యని అమెరికన్ బిళ్లలు మామూలుగా లేనిచోట్ల ఏజంట్లు కావలెను

DAWN & Co.,
Kalbadevi BOMBAY 2

సరియైన నకలు

ఆంధ్ర ఇన్సూరెన్సు కంపెనీ, లిమిటెడ్, మచిలీపట్నం

రెజిస్ట్రేటరీగారి సమక్షానకు —

ఆర్యా, క్లెయిము పరిష్కార ప్రశంస

వందనములు. మా భర్త, లేటు మార్తాల గుర్విరెడ్డిగారు తమ కంపెనీలో పట్టా నెం. 23886 క్రింద రు. 1000 ఇన్సూరు చేసియుండి వక్క సంతు చెల్లించనిపోయిరి. కయస్సు నిర్ధారణ, పట్టా దఖలు జరిగియుండలేదు. వారసత్వపు హక్కు ధృవపరుచుకొనుటకు కొంత ఆలస్యము జరిగింది. ఈ ఆలస్యము మా ప్రాంతమున కొంత ఆదుర్దా కలిగించినది. ప్రొద్దుటూరులోని తమ స్పెషల్ యేజంటు శ్రీ ఆర్. రామలింగా రెడ్డిగారు తగు శ్రద్ధతో కంపెనికి వ్రాసిరి. బందరునుండి శ్రీ ఎ. యల్. నరసింహం పంతులుగారు ఎజెన్సీ మేనేజరు, అనంతపురం నుండి రాయలసీమ బ్రాంచి ఆఫీసు, ఆఫీసర్ - ఇన్‌చార్జి గారగు శ్రీ డాక్టర్ చక్రాల సీతారామయ్యగారు మా గ్రామమునకు వచ్చి విచారించి, సదరు క్లెయిము మొత్తమున్నూ, యీ ఆలస్యమయినందులకు వడ్డీ రు. 35-13-0 లు చేర్చి, మొత్తం రు. 1044-9-6 మా పుత్రయులకు చెరి రు. 522-4-9 చొప్పున నెం. 7782, 7783 చెక్కులను మదరాసు యం. పి. సి. బ్యాంకు లిమిటెడ్ పైన యిప్పించినందులకు కృతజ్ఞులము. తమ కంపెనీ వుద్యోగులు జన సామాన్యమునకు చేయుచున్న సేవ, విశ్వాసములను, పురస్కరించుకొని, మా ప్రాంతపువారు, తమ కంపెనీలో విరివిగా చేరుచున్నారు తమ కంపెనీ దిన దినాభివృద్ధిగాంచుగాత. ఇట్లు,

డా. చక్రాల సీతారామయ్య, ఆఫీసర్ ఇన్‌ఛార్జి, రాయలసీమ బ్రాంచి ఆఫీసు, అనంతపురం.

మార్తాల సుబ్బమ్మ, మార్తాల పోబులమ్మ, లేటు. మార్తాల గుర్విరెడ్డిగారి భార్యలు, యర్రబల్లె, దువ్వూరుపోస్టు, కడపజిల్లా 4-1-43

సురాజమల్స్

వజ్రములు

నమ్మకమైన నగలవర్తకులు,

313, ఎస్ప్లనేడ్, - - మద్రాసు.

Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street, Madras.